జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373



సంపుటి 7 సంచిక 307 | హైదరాబాద్, జనవరి 19 శుక్రవారం 2024 | 8 పేజీలు | వెల : 5.00




## కుప్ప కూలిన గ్రీన్‌ఫీల్డ్ హైవే బ్రిడ్జి స్లాబ్

వైరా: ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవారం వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవే బ్రిడ్జి కుప్పకూలింది. కాంక్రీట్ పోస్తుండగా ఒక్కసారిగా బ్రిడ్జి స్లాబ్ కూలింది. దీంతో అప్రమత్తమైన కార్మికులు బ్రిడ్జిపై నుంచి దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. కాగా ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. .

## ఆరు గ్యారంటీల స్టేటస్ తెలుసుకోండి..

వివరాలు 7లో..

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం..

### 16 మంది విద్యార్థుల దుర్మరణం..



గుజరాత్: ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. గురువారం గుజరాత్‌లోని వడోదరలో హరిణి చెరువులో పడవ మునిగి 16 మంది దుర్మరణం పాలయ్యారు. వారిలో 14 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లయింతైంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం సహాయ సిబ్బంది, గజ ఈతగాళ్లు వెతుకులాడుతున్నారు.ఒక ప్రైవేట్ పాఠశాలకు చెందిన 23 మంది విద్యార్థులు, నలుగురు ఉపాధ్యాయులు విహార యాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకున్నది. వారిలో ఎవరూ లైఫ్ జాకెట్లు ధరించలేదు. ఈ ప్రమాదం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై సీఎం భూపేంద్ర పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బోటు ప్రమాదంలో విద్యార్థులు మృతి చెందడం పట్ల గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తీవ్ర సంతాపం తెలిపారు. సమాచారం తెలియగానే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నం

## దావోస్‌లో సీఎం రేవంత్



దావోస్: రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'ఆహార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత్‌లో రైతుల ఆత్మహత్యలు అతిపెద్ద సమస్య అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు, ఆధునిక టెక్నాలజీ లేదన్నారు. రైతులకు సరైన లాభాలు రావడం లేదని.. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు.రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నమని.. లాభాలు వస్తే రైతు ఆత్మహత్యలు 99శాతం ఉండడవన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరమని, ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు స్థిరమైన మోడల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని.. రైతులు ఎప్పుడూ ప్రపంచానికి సహాయం చేస్తూనే ఉన్నారని.. ఇప్పుడు ప్రపంచం రైతులకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

# 28న కరీంనగర్‌కు అమిత్ షా



కరీంనగర్ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈనెల 28న కరీంనగర్ రానున్నారు. ఆరోజు బీజేపీ నిర్వహించే క్లస్టర్ సమావేశానికి హాజరుకానున్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని క్రియాశీల కార్యకర్తలతో నిర్వహించే సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సమ్మేళనంలో ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలోని 20 మంది కార్యకర్తల చొప్పున పార్లమెంట్ పరిధిలో దాదాపు 40 వేల మంది కార్యకర్తలు పాల్గొననున్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్ హాలులో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి హాజరైన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈ విషయాన్ని ప్రకటించారు. సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, గంగాడి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ, అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, రాష్ట్ర నాయకులు మీసాల చంద్రయ్య, క్రిష్ణారెడ్డి, చెన్నమనేని వికాస్ రావు, ఆరెపల్లి మోహన్, బాస సత్యనారాయణ, బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పార్టీ నేతలను సమాయాత్తం చేయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ అంతర్గత సమావేశానికి దాదాపు 700 మంది మంది నాయకులు వచ్చారు. వీరిలో ఒక్కొక్కరిని ఒక్కో ఎంపీటీసీ ప్రాతినిధ్యం వహించే ప్రాంతానికి సమన్వయకర్తలుగా నియమించారు. రాబోయే ఎన్నికల్లో తమకు అప్పగించిన గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలను సమన్వయం చేయడంతోపాటు అత్యధిక ఓట్లు సాధించి గెలుపే లక్ష్యంగా చేసుకుని పనిచేయనున్నారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన నాయకుల్లోని జోష్ ను చూసిన సంజయ్ మాట్లాడుతూ బీజేపీ కార్యకర్తల జోష్ చూసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయడానికే భయపడుతున్నాయని వ్యాఖ్యానించారు. "నా బలం.. బలగం మీరే.

(మిగతా 2లో..)

# త్వరలో ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ..



హైదరాబాద్, : త్వరలోనే మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తమ పార్టీ ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గురువారం పార్టీ ఎమ్మెల్సీలతో సమావేశం అయిన ఆయన.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉండే అవకాశం ఉందన్నారు. మరోవైపు ఈ ఏడాదిలో వరుసగా వివిధ ఎన్నికలు ఉన్నాయని, వీటిని ఎదుర్కొనేందుకు పార్టీ సంసిద్ధంగా ఉండాలని ఎమ్మెల్సీలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవకాశాలు బలంగా ఉన్నాయని నమ్మకం వెలిబుచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు విస్తృతంగా పని చేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు పార్టీకు చెవులు, కళ్లు మాదిరిగా పనిచేయాలని చెప్పారు. జిల్లా కేంద్రంగా పార్టీ కార్యక్రమాలను మరింత చేపడతామని పేర్కొన్నారు. త్వరలోనే మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలతో సమావేశం ఉంటుందని.. అందులోనే శాసన మండలి పార్టీ నేతను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ తరపున కాంగ్రెస్‌పై ఒత్తిడి కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్‌కు గుర్తు చేస్తామన్నారు. హామీలను అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తే.. అసెంబ్లీలో ఉన్న బలమైన ప్రతిపక్షాలు శాసనసభ వేదికగా ప్రశ్నిస్తాయని ఆయన హెచ్చరించారు. శాసనమండలి సభ్యులు తమ నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకొని రానున్న వివిధ ఎన్నికల్లో పనిచేయాలని సూచించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పోలిట్ బ్యూరో వరకు పునర్వ్యవస్థీకరించాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ భావిస్తున్నారని చెప్పారు. చురుకైన నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని, వారి సేవలను పార్టీ ఉపయోగించుకుంటుందని ఆయన చెప్పినట్లు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గెలుపు అవకాశాలు బలంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు తమ తమ నియోజకవర్గాల్లో విస్తృతంగా పనిచేయాలని వారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ స్టేషన్‌లో సోదాలు..

### రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన ముగ్గురు కానిస్టేబుళ్లు..




హైదరాబాద్, : చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఒక కేసు విషయంలో నిందితుడి వద్దనుండి ఐదు లక్షల రూపాయలు డిమాండ్ చేశారు పోలీసులు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకటరమణ అనే వ్యక్తిపై రెండు కేసుల్లో నాన్ బేయిలబుల్ వారెంట్లు జారీ అయ్యాయి. కావున, అరెస్టు తప్పదని బాధితుడిని బెదిరించారు ముగ్గురు కానిస్టేబుళ్లు. తనను అరెస్టు చేయకుండా ఉండాలంటే తమకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని బాధితుడిని డిమాండ్ చేశారు. దీంతో ఇతరుల దగ్గర అప్పు చేసి మరి పోలీసులకు మూడు లక్షల రూపాయలు చెల్లించాడు బాధితుడు. అయితే ఒప్పందం ప్రకారం కుదుర్చుకున్న మిగతా రెండు లక్షల రూపాయలను కూడా చెల్లించాలని పలు దఫాలుగా బాధితుడని వేధించారు కానిస్టేబుళ్లు. దీంతో బాధితుడు తండ్రి అతని సోదరుడు కలిసి పలు సందర్భాల్లో ముగ్గురు కానిస్టేబుల్ లకు మిగతా డబ్బును కూడా చెల్లించారు. అయినా సరే వేధింపులు ఆగకుండా పదేపదే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తుండటంతో ఏసీబీని ఆశ్రయించారు బాధితులు. బాధితుల ఫిర్యాదు మేరకు గత ఏడాది అక్టోబర్లో కేసు నమోదు చేసింది ఏసీబీ. అప్పటినుండి కేసుకు సంబంధించిన (మిగతా 2లో..)

## బీఆర్ఎస్ సిట్టింగ్‌లకే మళ్లీ సీటు ఇస్తుందా?


### అభ్యర్థులను మార్చుతారా..? అంతా సస్పెన్స్!



హైదరాబాద్, : పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్రంలోని పార్టీలన్నీ పోటీకి సిద్ధమవుతున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు స్థానాలకు ప్రధాన పార్టీల నేతలు బరిలో నిలిచేందుకు రెఢి అయ్యారు. ఇప్పటికే టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్‌లకే మళ్లీ సీటు ఇస్తుందా? లేక అభ్యర్థులను మార్చుతారా అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో ఖంగుతిన్న ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇటివలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 14స్థానాల్లో గులాబీ పార్టీ గెలిచింది కేవలం రెండు స్థానాలు మాత్రమే. అందులో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అయితే, ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలుచుకోలేదు. ఈ నేపథ్యంలో దారుణ ఓటమి నుంచి కోలుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు భావిస్తున్నారు.

**పాలమూరు జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీజేపీ:**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ పాలమూరు జిల్లాలోని ఎంపీ స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపీకపై బీఆర్ఎస్ పార్టీలో విస్తృత చర్చ నడుస్తోంది. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడం, రెండు పార్లమెంట్ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉండడంతో విజయం నల్లేరు మీద నడకే అయ్యింది. మహబూబ్ నగర్ ఎంపీగా మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీగా పోతుగంటి రాములు విజయం సాధించారు. ఇరువురు ఎంపీలు మెతక వైఖరి ఇతర కారణాలతో అటూ నియోజకవర్గంలో, ఇటూ అధిష్టానం మెప్పును సాధించడంలో ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేకపోయారు. (మిగతా 2లో..)


| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

## పోలీస్ స్టేషన్‌లో సోదాలు..

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు వెరిఫై చేసిన అనంతరం ముగ్గురు కానిస్టేబుళ్లపై ఏసీబీ చర్యలు తీసుకుంది. చైతన్యపురి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ మల్లేశం, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ బాబు, కోర్ట్ కానిస్టేబుల్ నరేందర్ లను ఏసీబీ అరెస్టు చేసింది. వీరితోపాటు కానిస్టేబుల్ అనుచరులపైన ఏసీబీ కేసు నమోదు చేసింది. మొత్తం ఏడుగురిని విచారించిన ఏసీబీ అధికారులు ఒక్క ఆధారాలు సేకరించిన తర్వాత అరెస్టు చేసింది. ఈ వ్యవహారంపై మిగతా సిబ్బంది పాత్ర గురించి ఏసీబీ లోతుగా దర్యాప్తు చేస్తుంది. ఈ క్రమంలోనే చైతన్యపురి పోలీస్ స్టేషన్లలోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఏసీబీకి ఫిర్యాదు చేసిన బాధితుడు వెంకటరమణపై చైతన్యపురి పోలీస్ స్టేషన్లోనే రెండు కేసులు నమోదు అయ్యాయి. 2022లో నమోదైన ఈ కేసులోనే బాధితుడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యిందని నమ్మించి పోలీస్ సిబ్బంది అతని నుండి లంచం డిమాండ్ చేశారు.. ఈ వ్యవహారంలో మిగతా సిబ్బంది పాత్ర పై కూడా ఏసీబీ దర్యాప్తు చేస్తుందని అధికారులు తెలిపారు.

## 28న కరీంనగర్‌కు అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

సిరిసిల్ల జిల్లాలో అధికారంలో ఉన్నన్నాళ్లు కేటీఆర్ బీజేపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా భరించారు. కొట్లాడారు. జైలుకు వెళ్లారు. మీ పోరాటానికి హ్యాట్సాఫ్' అని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది మోడీ సర్కారేననే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. రాష్ట్రంలోనూ బీజేపీ నుండి అత్యధిక మంది ఎంపీలు గెలిస్తేనే తెలంగాణకు అదనపు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే మోడీతోనే సాధ్యమనే భావన కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తామని ఆ పార్టీల కార్యకర్తలు కూడా చెబుతున్నారని తెలిపారు. ఇక తనను ఎంపీగా గెలిపించిన తరువాత చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తరువాత ఏనాడూ ఖాళీగా కూర్చోలేదని బీజేపీ కార్యకర్తలు తలెత్తుకుని కాషాయ జెండా పట్టుకుని తిరిగేలా పోరాటాలు చేశానన్నారు. కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్, మోడీ చేసిందేమిటని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎంపీగా గెలిచాక దాదాపు 10 వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందనే పూర్తి వివరాలను వెల్లడించడంతోపాటు అతి త్వరలో గ్రామ గ్రామాన ఈ మేరకు ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నోళ్లు మూయిస్తానని చెప్పారు.

## బీఆర్ఎస్ సిట్టింగ్‌లకే మళ్లీ సీటు ఇస్తుందా?

(మొదటి పేజీ తరువాయి)

**ప్రత్యామ్నాయంపై అధిష్టానం దృష్టి:**

ఈ నేపథ్యంలో మహబూబ్ నగర్ ప్రస్తుత ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మళ్లీ పోటీ చేస్తారా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలకు బలమైన అభ్యర్థులను బరిలో దించాలనే యోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నేతల కోసం కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిన ఆల వేంకటేశ్వర్ రెడ్డిని మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేయాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీపై ఆల అసక్తి చూపలేదని తెలిసింది. బీఆర్ఎస్ అధిష్టానం పరిగణలో మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజేందర్ రెడ్డిలు సైతం ఉన్నట్లు తెలుస్తోంది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోనూ సిట్టింగ్ ఎంపీ రాములును మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో బీఆర్ఎస్ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తోంది. ప్రముఖ ప్రజా గాయకుడు, రచయిత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్నను బరిలో దింపుతారని పార్టీలో చర్చ నడుస్తోంది. అయితే ఇదే స్థానం నుంచి పోటీ చేసేందుకు మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా బలమైన అభ్యర్థులను బరిలో దింపి సత్తా చాటాలనే ప్రయత్నంలో సిట్టింగ్ ల సీట్లు ఉంటాయా ఊడతాయా అంటూ గులాబీ పార్టీలో చర్చ నడుస్తోంది.

## ఫిబ్రవరి నుంచి మహిళలకు 2,500

హైదరాబాద్, జనవరి 18 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలోని మహిళలకు రేవంత్ సర్కార్ త్వరలో గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అధికారంలోకి వచ్చిన రెండో రోజే ఆరు గ్యారెంటిలో రెండు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ కార్డు పరిమితి రూ. 15 లక్షలకు పెంచింది. తాజాగా మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. తాజాగా మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. బడ్జెట్‌లో ఈ స్కీం కోసం నిధులు కేటాయించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఏటా రూ.10 వేల కోట్లు అవసరమవుతాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. మహాలక్ష్మి గ్యారెంటీలో భాగంగా ఈ పథకం అమలు చేయనుంది. ఎంపీ ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే అమలు చేసే యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. కుటుంబంలో ఒక మహిళకు మాత్రమే ఈ పథకం వర్తించనున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డు ప్రామాణికంగా పథకం అమలు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, ట్యాక్స్ చెల్లించే వారికి ఈ పథకం వర్తించకపోవచ్చు. భర్త ట్యాక్స్ కట్టినా లేదా ఊూ రిటర్న్ ఫైల్ చేసిన అర్హులు కాదని సమాచారం. దీనిపై మరికొన్ని రోజుల్లో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నవంబర్ 15 న వికసిత భారత్ సంకల్ప యాత్ర కు శ్రీకారం చుట్టనున్న ప్రధాని నరేంద్ర మోడీ...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): దేశ ప్రజల శ్రేయస్సుతోనే సుసంపన్న భారతదేశం సాధ్యమనే దూరదృష్టితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సునే ధ్యేయంగా వారి అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. ఈ పథకాల పరిపూర్ణ సద్వియోగం ద్వారా ప్రజాభివృద్ధితో పాటు దేశాభివృద్ధి ముడిపడి వుందని యోచించారు. అలాగే అమలవుతున్న ప్రతిష్టాత్మక పథకాల ప్రయోజనాలు నిర్దేశిత లబ్ధిదారులకు లభించినప్పుడే వాటి అమలు సంతృప్తికర స్థాయికి చేరుతాయని అందుకు ప్రజలలో ఈ పథకాలపై విస్తృత అవగాహన అవశ్యకతను గ్రహించి ప్రధాని నరేంద్ర మోదీ జన జాతీయ దివస్-2023 నవంబర్ 15న జార్ఖండ్ లోని ఖుంటి నుంచి "వికసిత భారత్ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారు.కేంద్ర రాష్ట్రాల సమిష్టి సహాకార సమన్వయంతో దేశంలోని ప్రతి ఊరు, గ్రామం, మారుమూల ప్రాంతాలకు ప్రచార రథాలను తరలిస్తూ ప్రజలందరికీ కేంద్ర ప్రాయోజిత సంక్షేమ పథకాలైన ఉజ్వల యోజనతో మహిళలకు పొగరహిత వంట గది ద్వారా ఆరోగ్యకర జీవనం, ఆయుష్మాన్ భారత్ ద్వారా లబ్ధిదారులకు దేశంలో ఎక్కడైన ఐదు లక్షల రూపాయలు వరకు ఉచిత వైద్యసదుపాయం, ఇంటి వద్దకే కుళాయిల ద్వారా రక్షిత త్రాగునీటిని అందిస్తున్న జల్ జీవన్ మిషన్, రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం అందిస్తున్న పీఎం కిసాన్, వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం చేస్తున్న పీఎం స్వానిధి, ఇళ్లు లేని వారికి సొంత ఇంటికలను నెరవేరుస్తున్న పీఎం ఆవాస్ యోజన, పోషకాహార లోపాల నుంచి మహిళలను కాపాడుతున్న పోషన్ అభియాన్, తల్లి బిడ్డలకు సరక్షణ కల్పిస్తున్న పీఎం మాతృవందన యోజన, దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత భరోసానిస్తున్నప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన వంటి పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహనను కల్పిస్తూ వాటిని సద్వియోగం చేసుకుని ప్రజలు సాధించిన పురోగతిని లఘుచిత్రాల తో ప్రదర్శనలను నిర్వహిస్తున్నారు. ఈ వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో సంక్షేమ పథకాల శిబిరాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు ఎటువంటి పథకాలలో చేరని అర్హులు నమోదు చేసుకునే సౌకర్యాలను కల్పించి వారికి తక్షణమే ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో పాటుగా నేటి అధునిక సాంకేతిక ప్రపంచంలో డ్రోన్లు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకు న్నాయి. అటువంటి డ్రోన్లను వ్యవసాయంలో ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాలను కేంద్ర పౌర, విమానయాన మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందిన సంస్థల ప్రతినిధులచే పంటలకు ఎరువులు వేయడం, పోషకాలను జల్లడం, క్రిమిసంహారకాలను పిచికారి చేయడంవంటి విధానాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా రైతులకు తెలియజేస్తున్నారు. ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి పలుమార్లు లబ్ధిదారులతో సంభాషిస్తూ వారి జీవితాలలో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన మార్పులను వారి మాటల్లోనే ప్రజలకు తెలియపరుస్తారు. లబ్ధిదారులు వివరించే విషయాలు 2047 నాటికిశతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాలకు సిద్ధమవుతున్న మనకు వికసిత భారత్ సాక్షాత్కార సంకేతాలుగా పరిగణించవచ్చు. రెండు నెలలుగా దేశ వ్యాప్తంగా విజయ పథంలో నడుస్తున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర ఇప్పటికి 15 కోట్ల మంది ప్రజలకు చేరువైంది. లక్ష గ్రామ పంచాయితీలు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని నూరు శాతం పొందాయి. నాలుగు కోట్లకు పైగాప్రజలు ప్రాథమిక వైద్య సేవలను ఉపయోగించుకున్నారు. 11 కోట్ల మంది ప్రజలు 2047 నాటికి భారత్ అభివృద్ధి సాధనకు వారి భాగస్వామ్యన్ని అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మై భారత్ యాప్ లో 38 లక్షల మంది వారి పేర్లను నమోదు చేసుకున్నారు. 17 వేల గ్రామాలకు బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా గుర్తింపు నొందాయి. హర్ ఘర్ జల్ పథకం 79 వేల గ్రామాలకు చేరింది. అలాగే 25 కోట్లమంది ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందారన్న నివేదికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు యావత్తు దేశం కాంక్షిస్తున్న 2047 "హమారి సంకల్ప్ వికసిత భారత్ దిశగా కోనసాగుతుంది.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్.**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 18.: జిల్లాలోని బెల్లంపల్లి నియో జకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం లతో కలిసి నియోజకవర్గ స్థాయి అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను పర్యవేక్షించి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని శాఖల వారిగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై ఆయా శాఖల అధికారులు అందించే వివరాల ప్రకారం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపించాలని, పాఠశాలల్లో బాలబాలికలకు ప్రత్యేక మూత్రశాలలను రెండు నెలల లోగా పూర్తి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యానవన, పురపాలక శాఖలు, ఇతర శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై 10 రోజులలోగా మండలాల వారిగా, శాఖల వారిగా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా అధికారులు తమను సంప్రదిస్తే సంపూర్ణ మద్దతు అందించి పనులు జరిగేలా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, మందమర్రి, గోలేటి ఏరియా జనరల్ మేనేజర్లు మనోహర్, రవిప్రసాద్, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



అసిఫాబాద్ జిల్లా జనవరి 18 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని 335 గ్రామపంచాయతీలలో ప్రాథమిక అవసరాలను గుర్తించి సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులతో ఇంజనీరింగ్, మహిళ అభివృద్ధిపై ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలని, గ్రామాలలో పనిచేస్తున్న 29 శాఖలను సమన్వయం చేసుకొని గ్రామసభలను నిర్వహించి ప్రణాళిక రూపొందించి ఈ-గ్రామసభ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలను నిర్వహించాలని, శిశు, మహిళ అభివృద్ధి, ఆరోగ్యం అంశాలపై పరిశీలించి గ్రామసభలలో వివరాలు తెలియజేయాలని, ప్రజలతో, గ్రామపంచాయతీ పాలకవర్గంలో చర్చించి ప్రణాళిక రూపకల్పనకు కృషి చేయాలని, ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్లు, భవనాల నిర్మాణాలు, త్రాగునీరు, వ్యవసాయం, ఇతర రంగాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని, సి. ఎస్. ఆర్. నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని తెలిపారు. రూపొందించిన ప్రణాళికల వివరాలను ఈనెల 31వ తేదీలోగా ఈ - గ్రామ స్వరాజ్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం

**జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 18 : ఫిబ్రవరి 16వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశంతో పాటు నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం, కార్యవర్గ ఎన్నిక సంబంధిత రాష్ట్ర శాఖ ఉత్తర్వులను జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, కార్యదర్శి డా? సాగి అనిల్కుమార్, వైస్చైర్మన్ చందూరి మహేందర్తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వార్షిక సర్వసభ్య సమావేశం, నూతన ఎన్నిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీలో శాశ్వత సభ్యత్వం గల పోషకులు, ఉప పోషకులు, జీవిత సభ్యులు, జీవిత సహచరులతో ఫిబ్రవరి 16న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వార్షిక సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నమోదు అయిన శాశ్వత సభ్యత్వం పొందిన వారు తమ రెడ్ క్రాస్ గుర్తింపు కార్డు / ఆధార్ కార్డు / ఓటరు గుర్తింపు / డ్రైవింగ్ లైసెన్స్ / ఇతర ఫోటో గుర్తింపు కార్డులతో తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభ్యత్వం పొందిన వారి చిరునామా వివరాలలో మార్పులపై ప్రత్యేకంగా ఫోన్ చేసి సమాచారం సేకరించడం జరిగిందని, ఇతరు సభ్యులు చిరునామాలో మార్పులు కావాలనుకునే వారు తమ వివరాలను తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గల రెడ్ క్రాస్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మేనేజ్మెంట్ కమిటి సభ్యులు వ్యాసభట్ రాధాక్రిష్ణ, జిల్లా కోశాధికారి పడాల రవీందర్, జిల్లా కమిటి సభ్యులు మధుసూదన్రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, సత్యపాల్ రెడ్డి, ఎడ్ల కిషన్, నాగేందర్ పాల్గొన్నారు.

## మావోయిస్టు స్థావరాలపై పోలీసుల మెరుపుదాడి

బీజాపూర్ ప్రజాపాలన ప్రతినిధి:ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని కాంకేర్, యు నారాయణ్ పూర్ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన అబోజ్ మాడ్ అటవీ ప్రాంతంలోనీ ఉర్చ పాల్, పరౌది, పాంగూర్, టేకమెట, ముస్ పార్సీ, కుకూర్ లోని మావోయిస్ట్ క్యాంప్ ల మీద పోలీసులు మెరుపు దాడి చేసారు. .ఈ దాడిలో మావోయిస్ట్ ల రాకెట్ లాంచర్ ల ఫ్యాక్టరీలను ధ్వంసం చేసారు. భారీ స్థాయిలో రాకెట్ లాంచర్లు, వాటి తయారీకి ఉపయోగించే వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. కొన్ని చోట్ల పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయని సమాచారం.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు





మధిర రూరల్ జనవరి 18 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని మధిర టౌన్ తెలుగుదేశం పార్టీ ఘన నిర్వహించి నివాళులు అర్పించింది. మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు టౌన్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు శేఖర్ బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయం అంటే పరిపాలన అంటే తెలుగుదేశం పార్టీ కిముందు తర్వాత అని చెప్పుకోవాల్సి ఉందని, ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల రాజకీయ చైతన్యం కల్పించింది తెలుగుదేశం అని, కిలో బియ్యం రెండు రూపాయలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పక్కా గృహాలు,చేనేత కార్మికులకు ఉపాధి కల్పన కొరకు జనతా వస్త్రాలు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మాండలిక పరిపాలన విధానం, ప్రజల వద్దకు పాలన, యువతకు విద్యావంతులకు రాజకీయ ప్రవేశం కల్పించిన ఘనత, తెలుగువారి ఆత్మగౌరవాణి నలుచెరుగుల చాటిన ఘనత అన్న ఎన్టీఆర్ దేని అన్నారు. అనంతరం పార్టీ ఆఫీస్, జిలుగుమాడు, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సెంటర్ లలో గల విగ్రహాలకు పూలమాలు వేసి నివాళు లర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగాల రామకోటి, మేడేపల్లి రాణి, మైనీడి జగన్ మోహన్ రావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, వాసిరెడ్డి ప్రకాశరావు, గడ్డం రమేష్ ,గద్దల ప్రకాష్ రావు, మేడ వెంకటేశ్వరావు, చావా శివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వట్టి కొండ నాగేశ్వరరావు, వేల్పుల కొండ,బెల్లంకొండ రామకోటయ్య, మన్నేపల్లి రత్నకుమారి, కోనేరు రాణి, పాశం రామనాథం, ఎలమంచిలి శివ, అనుమోలు సతీష్, వాసిరెడ్డి ఉపేంద్ర ,వాసిరెడ్డి ఈశ్వరరావు, నాగులవంచ శ్రీనివాసరావు, చట్టు వెంకటేశ్వర్లు, చేకూరి రవి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం నియోజవర్గ పరిధిలో ఈరోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ముదిగొండ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనపర్తి వీరబాబు ఆధ్వర్యంలో ముదిగొండ సెంటర్లో ఉన్నటువంటి ఎన్టి రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది తర్వాత పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండలం అధ్యక్షుడు కనపర్తి వీరబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగు ప్రజలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చి సంక్షేమ పథకాలను రుచి చూపించిన యువపురుషుడు సంక్షేమాన్ని అభివృద్ధిని భారతదేశంలో ముందు వరుసలో ఉంచి నూపించిన వ్యక్తి మహానుభావుడు ఎన్టీ రామారావు గారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ముదిగొండ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రామారావు మండల నాయకులు మాదాల శీను మంగయ్య వీరబాబు ఉపేందర్ రాఖీ గోపి బాబు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది జై తెలుగుదేశం జై చంద్రబాబు నాయుడు జోహార్ ఎన్టీఆర్అనంతరం ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా మ్మెదట పార్టీ ఆఫీసు నందు ఎన్టీఆర్ విగ్రహంకు పూజ చేసి ఆ తరువాత జిలుగుమాడు విగ్రహం వర్ధ.తరువాత ఎన్టీఆర్ సర్కిల్ .ఆ తరువాత చేకూరి బాబూరావు ఇంటి వర్ద .చివరలో అంబేత్కర్ సర్కిలో అన్న విగ్రహంకు కొబ్బరి కాయలు కొట్టి.పూలదండలతో అన్న పట్టణ కమిటి ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించటమైనది అనంతరము అంబేత్కర్ సర్కిల్ లో సుమారు 600 వందల మందికి అన్నధానం నిర్వహించటమైనది. ఈ నిర్వాహణకు సహకరించిన అన్నగారి అభిమానులు అందరికి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు గారు పేరు పేరున కృతజ్ఞతలు తెలియ పరిసినారు

## ఉప్పల్లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



మేడిపల్లి, జనవరి18 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ సర్కిల్ చిలకానగర్ చౌరస్తాలో గూడపాటి ఫౌండేషన్ చైర్మెన్ గూడపాటి శరత్ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందమూరి సువాసిని పాల్గొని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటసార్వభౌమిడిగా, ప్రజా నాయకుడిగా,తెలుగు జాతికి, తెలుగు భాషకు గుర్తింపు తెచ్చిన కారణజన్ముడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు.నందమూరి తారక రామారావు ఎన్నో కష్టనష్టాలకోర్చి, క్రమశిక్షణ,పట్టుదల ఆయనని ఈస్థాయికి తీసుకొచ్చాయని,సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని అన్నారయన,తెలుగు ప్రజలు ఉన్నంతకాలం చిరస్థాయిలో నందమూరి తారక రామారావు నిలిచిపోతారని సుహాసిని అన్నారు. అనంతరం గుడిపాటి ఫౌండేషన్ చైర్మన్ శరత్ మాట్లాడుతూ నందమూరి తారకరామరావు వర్ధంతి సందర్భంగా హరికృష్ణ కుమార్తె నందమూరి సుహాసినిని పిలవగానే వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం,అన్నదానం,చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేస్తానని శరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకానగర్ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, హిమాం,హేమంత్ కుమార్, మౌలాలి, రమేష్,తదితరులు పాల్గొన్నారు.


## రొంపల్లి టు గుండాల రోడ్డును మళ్లీ పునర్నిర్మిస్తాం

### జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



అసిఫాబాద్ జిల్లా జనవరి 18 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతమైన గుండాల గ్రామంకు రోడ్డు నిర్మించాలని గుండాల గ్రామస్తులు జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ ను గురువారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేసిన రోడ్డు కోతకు గురి కావడం వల్ల రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, విన్నవించారు. ఈ సమస్యను ఎస్పీ సానుకూలంగా స్పందించి, రొంపల్లి నుండి గుండాల గ్రామానికి సుమారు 7 కిలోమీటర్ల రోడ్డు నిర్మించడం జరిగిందని, భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురి కావడం బాధాకరమని, తిరిగి ఆ రోడ్డును పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారం రోజులలో పునర్నిర్మిస్తామని, గుండాల గ్రామస్తులకు ఎస్పీ హామీ ఇచ్చారు. పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ కోట్నాక జంగు భాయ్, మాజీ ఎంపీటీసీ కోవా మోతిరాం, మర్సకోల రాము, మర్సకోల తిరుపతి (టీచర్) అశోక్, పత్తు బాయ్,

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అయోధ్య అక్షింతలు



ఎర్రుపాలెం జనవరి 18 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రిపాలెం మండలం జమలాపురం గ్రామంలో గురువారం నాడు శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుండి బాల రాముడి దగ్గర పూజింపబడిన అక్షింతలను శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు ఎర్రుపాలెం మండల లిబిజెపి నాయకులు ఉప్పల ధనుంజయ శర్మ తీసుకువచ్చి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించిలి స్వామి వారి ఆలయమునకు వచ్చిన భక్తులకు పంపిణీ చేయడం జరిగినది. లిఆధ్యాత్మిక సంస్థల ద్వారా బాల రాముడు దగ్గర పూజింపబడిన అక్షింతలు పంపిణీ భాగంగా కలశం తల పైన పెట్టుకుని భక్తులు, ప్రతి ఇంటి గడపకు వచ్చి అక్షింతలు పంపిణీ చేస్తామని తెలియజేసినారు. లిఇచ్చిన అక్షింతలు దేవుని మందిరంలో పెట్టి పూజించి జనవరి 22 స్వామి వారి ప్రాణ ప్రతిష్ట రోజున సాయంత్రం ఐదు దీపాలు వెలిగించి రెండు దేవుని మందిరంలో, రెండు కుడి, ఎడమ గడపకు, ఒకటి తులసికోటలో పెట్టి పూజించి అక్షింతలు తలమీద స్వీకరించాలనిలి ఇది మన స్వాభిమానం దేశ ప్రతిష్ట జాతి గౌరవం పెంపొందించేలా ప్రతి ఒక్కరు స్వీకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, వేద పండితులు విజయకృష్ణ, అనంతశయనచారి, అర్చకులు రాజీవ్ శర్మ, గ్రామస్తులు భక్తులు పాల్గొనడం జరిగినది.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## అక్రమ ఉపాధ్యాయ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

### డివైఎఫ్ఐ, కెవిపిఎస్,నాయకులు



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 18 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలో అక్రమ ఉపాధ్యాయ డిప్యూటేషన్లను రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిశెల కార్తీక్, కేబీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ లు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, ఏ డెడ్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్ర రాజ్యాంగ అక్రమ డిప్యూటేషన్లను వేసుకొని విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. దీని ద్వారా రెగ్యులర్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నష్టం జరుగుతుందని,ఆసిఫాబాద్, వాంకిడి, తిర్యాని, కాగజ్ నగర్, మండలాల్లో అధికంగా డిప్యూటేషన్లు ఉన్నాయన్నారు. ఒక పక్క ప్రభుత్వం డిప్యుటేషన్లు ఇవ్వద్దని నిబంధనలో ఉన్న, సుప్రీంకోర్టు డిప్యూటేషన్ ఇచ్చిన వాటిని ధిక్కరిస్తూ, జిల్లాలో డిప్యూటేషన్ కిష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారన్నారు. జిల్లాలో డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరారు.


**హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్**

ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171, వెబ్‌సైట్: www.hindustanbiosciences.in, ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

**నోటీస్**

విషయం: సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 29 క్రింద బోర్డు సమావేశం వర్తమానం

యూనిట్: హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ (స్క్రిప్ కోడ్: 532041)

పై విషయానికి రిఫరెన్స్‌గా ఎక్స్ఛేంజికి ఇలా తెలియజేయబడుతుంది. దిగువ వాటిని పరిశీలించేందుకు మెస్సర్స్ హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం బుధవారం 31 జనవరి, 2023న మధ్యాహ్నం 02.00 గం.లకు ప్లాట్ నెం.31, సాగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034లోని కంపెనీ నమోదిత కార్యాలయంలో జరుగుతుంది.

1. 31-12-2023తో ముగిసిన మూడు నెలల కాలానికి కంపెనీ యొక్క ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు.
2. 31-12-2023తో ముగిసిన మూడు నెలల కాలానికి పరిమితం చేయబడిన సమీక్ష నివేదిక.
6. అధ్యక్షుని అనుమతితో ఏ ఇతర వ్యవహారమైనా.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరఫున
సం/-
వెంకట రామ మోహన్ రాజు జంపన
మేనేజింగ్ డైరెక్టర్
(DIN:00060800)

Place: Hyderabad
Date: 12/01/2024








స్నేహ క్లబ్ తెలంగాణ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ పుట్టినరోజు సందర్భంగా స్నేహ కార్యాలయంలో ఆయన చేత కేక్ కట్ చేయించి ఆయనను శాలువాతో సత్కరిస్తున్న స్నేహ సంస్థల చైర్మన్ మరియు ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కటికల శివభాగ్యరావు. ఈ కార్యక్రమంలో స్నేహ మ్యాక్స్ ప్రెసిడెంట్ రామకృష్ణ, స్నేహ గ్రూప్ హెచ్ ఆర్ పద్మాశర్మ, కుసుమ భోగరాజు మరియు మాస్టర్ కి టీవీ ఛానల్ సిబ్బంది తదితరులు పాల్గొని శ్యాంసుందర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మెన్ మల్కా కొమరయ్య మెట్రో రైడ్ ప్రయాణికులతో మాట ముచ్చట



మేడిపల్లి, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): పల్లవి స్కూల్,ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గ్రూప్ చైర్మన్ మల్కా కొమరయ్య ఉప్పల్ లో మెట్రో ప్రయాణికులతో మాట ముచ్చట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రయాణంలో విభిన్నమైన ప్రయాణికులతో నిమగ్నమయ్యారు. ప్రజలతో ప్రత్యక్ష సంభాషణలను ప్రోత్సహించడం, వారి ఆందోళనలను అర్థం చేసుకోవడం మరియు అంతర్దృష్టులను పంచుకోవడం లక్ష్యంగా ఈ అసాధారణమైన ఇంకా ప్రభావవంతమైన చొరవ. మెట్రో రైడ్‌లో చైర్మన్ మల్కా కొమరయ్య యువకులు, సీనియర్ సిటిజన్లు మరియు ఐటి నిపుణులతో సహా సమాజంలోని క్రాస్ సెక్షన్‌తో సంభాషించారు. ఆకస్మిక చర్చలు స్థానిక సమస్యల నుండి ఆకాంక్షల వరకు ఉన్నాయి, ఇది పౌరుల ప్రత్యక్ష నిశ్చితార్థానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ చొరవపై ఛైర్మన్ మల్క కొమరయ్య తన ఆలోచనలను వ్యక్తం చేస్తూ “మెట్రో రైడ్ కేవలం ప్రయాణం మాత్రమే కాదుబీ ఇది నగరం యొక్క హృదయ స్పందనతో కనెక్ట్ అయ్యే అవకాశం. ప్రజా రవాణాపై తోటి ప్రయాణికులతో నిమగ్నమవ్వడం, వారి విలువైన చర్చలకు అనుమతించింది. కమ్యూనిటీకి మెరుగైన సేవలందించేందుకు మా నిరంతర ప్రయత్నాలకు అంతర్దృష్టులు దోహదం చేస్తాయి.”చైర్మన్ మల్కా కొమరయ్య పారదర్శకమైన మరియు అందుబాటులో ఉండే నాయకత్వానికి కొనసాగుతున్న నిబద్ధతలో ఈ చర్య భాగం. ఇంటరాక్టివ్ మెట్రో రైడ్ నగరం యొక్క నాడిని అర్థం చేసుకోవడంలో మరియు ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ ప్రయత్నాలను సమలేఖనం చేయడంలో ప్రత్యక్ష కమ్యూనికేషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 19, జనవరి 2024

# అయోధ్య రాముడితో రాజకీయాలా?

'రామో విగ్రహవాన్ ధర్మః' అని వశిష్ఠ మహర్షి రాముడి గురించి ఒక్క వాక్యంలో చెప్పారు. ధర్మానికి ప్రతీక శ్రీరాముడు అని దాని అర్థం. అలాంటి ధర్మబద్ధుడైన రాముడి విషయంలోనే కొన్ని శక్తులు అధర్మంతో వ్యవహరించే ప్రయత్నం చేస్తున్నాయి. ఐదు వందల ఏళ్ల తర్వాత మర్యాద పురుషోత్తముడికి ఒక కోవెలను హిందువులు వారి స్వంత డబ్బులతో నిర్మించి ప్రారంభించుకుంటున్న తరుణంలో ఎక్కడ లేని రాజకీయాలు, శాస్త్రాల పేరుతో కొందరు అపప్రథను మూటగట్టుకుంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఏ రోజూ హిందుత్వం, హిందువుల గురించి ఆలోచించని కాంగ్రెస్, కమ్యూనిస్ట్, బీఆర్ఎస్ తదితర రాజకీయ పార్టీలు, కుహనా మేధావులు, కొందరు స్వామీజీలు సైతం ఈ రోజు రాముడి పేరుతో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి సహించలేకపోతున్నారు. కాంగ్రెస్ తదితర విపక్షాలు చెబుతున్నట్లుగా నలుగురు శంకరాచార్యులు అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్ని వ్యతిరేకిస్తున్నారన్నది వాస్తవం కాదు. ద్వారకా, శృంగేరీ పీఠాధిపతులు తమపై వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. దేశ ప్రజల ప్రతినిధిగా, దేశ ప్రధాని మోదీ అక్కడి అన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి అన్ని విధాలా అర్హులని శృంగేరి పీఠాధిపతి భారతీ తీర్థ స్వామి మద్దతిచ్చారు. పూరీ శంకరాచార్యులు తాము తర్వాత వెళ్ళి రామ్ లల్లాను దర్శించుకుంటామన్నారు. ఇక మిగిలిన ఒక శంకరాచార్యులు అవిముక్తేశ్వరానంద సరస్వతి 2019లో జరిగిన లోక్?సభ ఎన్నికల్లో టికెట్ నిరాకరించడంతో మోదీకి వ్యతిరేకంగా రామ రాజ్య పరిషత్ తరపున పోటీచేసిన అభ్యర్థికి మద్దతిచ్చారు. వాస్తవాలు ఇలా ఉంటే కాంగ్రెస్, కమ్యూనిస్ట్ తదితర పక్షాలు బీజేపీ, వీహెచ్‌పీ, ఆరెస్సెస్?లను నిందించడం ఎంతవరకు సమంజసం. వాస్తవానికి అయోధ్యలో రామాలయం నిర్మిస్తోంది బీజేపీ, వీహెచ్‌పీ, ఆరెస్సెస్‌లు కాదు. అయోధ్య రామజన్మభూమి ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాయి కాబట్టి ఈ సంస్థలు దేవాలయ నిర్మాణానికి సహకరిస్తున్నాయి. ఒక ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలో రామాలయ నిర్మాణ ప్రక్రియ జరగాలన్న సుప్రీంకోర్టు సూచన మేరకు అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాటైంది. ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలోనే ఆలయ నిర్మాణం జరుగుతోంది. అందుకే ఆ ట్రస్ట్ స్వామీజీలకు, శంకరాచార్యులందరికీ, దేశంలోని వివిధ రంగాల ప్రముఖులకు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులకు గౌరవ పూర్వకంగా ఆహ్వానాలను అందించింది. ఇంత పెద్ద కార్యక్రమానికి ఒక ముఖ్య అతిథి ఉండాలనే ఉద్దేశంతో దశాబ్దాలుగా రామాలయ ఉద్యమానికి మద్దతిస్తున్న బీజేపీ అగ్రనాయకుడు, దేశ ప్రధాని నరేంద్ర మోదీని ఈ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించింది శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్. దీనిని చిలువలు, పలువలు చేసి రాద్ధాంతం చేసి రాజకీయం చేయాలనుకుంటున్నట్లుంది రాజకీయ పార్టీల వ్యవహార శైలి. సోనియా గాంధీ క్రిస్టియన్ కాబట్టి అయోధ్య రామాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనడంలేదనే వాస్తవం చెబితే సరిపోతుంది. కాని అది బీజేపీ, ఆరెస్సెస్ కార్యక్రమం అంటూ ఒక విమర్శ చేసి కాంగ్రెస్ పార్టీ ట్రస్ట్ ఆహ్వానాన్ని తిరస్కరించి, హాజరుకాబోవడంలేదని తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ నిర్ణయాన్ని ఆ పార్టీ నాయకులే తప్పుపడుతున్నారు. రాముడు ప్రజలందరి దేవుడని, ఆరాధ్యదైవమని వారు పార్టీ అధినాయకత్వానికి స్పష్టం చేస్తున్నారు. పార్టీ బహిష్కరించినా తాము పాల్గొంటామని ఇప్పటికే గుజరాత్‌తోపాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. రామమందిరం, బాబ్రీ మసీదు వివాదంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన ఇక్బాల్ అన్సారీ సైతం ఈ ఉత్సవానికి హాజరవుతుంటే కాంగ్రెస్ బహిష్కరించడం సమంజసం కాదని బీజేపీ తప్పు పడుతోంది. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీగా రుజువు చేసుకుంటూనే ఉంది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కూడా సోమనాథ్ దేవాలయ ప్రారంభోత్సవానికి హాజరు కాలేదు. కశ్మీర్‌కు 370 ఆర్టికల్‌తో ప్రత్యేక ప్రతిపత్తి కల్పించి ముస్లింల దాడులతో అక్కడి నుంచి హిందువులు పారిపోయేలాగా చేసింది కాంగ్రెస్ పార్టీ. దేశంలో హిందువులకు నష్టం కలిగేలాగా హిందూ వ్యతిరేక చట్టాలు, వక్ఫ్ చట్టం లాంటివి చేయడంతో కాంగ్రెస్ హిందూ వ్యతిరేక ధోరణి బహిర్గతమైంది. ఇక కమ్యూనిస్టులు, హేతువాదులు, కుహనా మేధావులు సైతం పక్కా సెక్యులర్ వాదులమంటూ హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటారు. ట్రస్ట్ ఆహ్వానాన్ని అందుకున్న కమ్యూనిస్టు నాయకుడు సీతారామ్ ఏచూరి మాట్లాడుతూ మతం వ్యక్తిగతం కాబట్టి హాజరు కాలేనని ప్రకటించడం శోచనీయం. కమ్యూనిస్ట్ ప్రభుత్వాలు అధికారికంగా ఇఫ్తార్ విందులిచ్చినపుడు, క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలకు హాజరైనప్పుడు మతం వ్యక్తిగతం అనే విషయం ఆయనకు ఎందుకు గుర్తుకు రాలేదన్నది ప్రశ్న. అలాగే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆ రాష్ట్రంలోని ముస్లింల ఓట్ల కోసమే రామాలయ ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని వ్యతిరేకిస్తున్నారనే విషయం గ్రహించలేనంత అమాయకులా హిందువులు? ఇక రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ రామాలయ ప్రారంభోత్సవం విషయంలో తమ వైఖరి ప్రకటించకుండా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యాదాద్రి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా తాము అక్షింతలు పంచి ఉంటే గెలిచేవారమని మాట్లాడడం శోచనీయం. గతంలో బీఆర్ఎస్ అధినాయకుడు కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అనిబీ రామ జన్మభూమి, రావణ జన్మభూమి, కృష్ణ జన్మభూమి అంటూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ మాట్లాడిన విషయం అందరికీ గుర్తుంటుంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ రక్షణ రంగంలోనే కాకుండా ఆర్థిక, సామాజిక అంశాలపైనా, దేశ ప్రజలందరి అభివృద్ధి కోసం సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ ధ్యేయంగా కృషి చేస్తోందన్న వాస్తవాన్ని గ్రహించకపోతే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రెస్ గల్లంతు కావడం ఖాయం.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# జనస్మృతిలో చిరస్మరణీయుడు

పవిత్ర భారత దేశం ప్రపంచ దేశాలకు భిన్నమైనది. ఏ దేశంలోలేని విచిత్రమైన వర్ణ కులవ్యవస్థ ఇక్కడ పుట్టి, అది భారతీయుల మధ్య మాత్రమే కులాలుగా వ్రేళ్ళూనుకుంది, క్రమంగా కులానికి మతం కూడా తోడై, క్రమంగా హిదూత్వం పేరిట, బ్రాహ్మణీయ సనాతన ధర్మంగా విదేశాల్లోనూ వినూత్నంగా విస్తరిస్తోంది.అది భారతీయ వివక్షతల రూపం మార్చుకుంటూ, తమ అంతర్గత అంతరాలను, నిరాటంకంగా విస్తరింప జేస్తోంది.ఈ సామజిక విభజన రేఖలు చెరపటానికి బుద్ధుడు, ప్రజాకవి వేమన, సంత్ రవిదాస్ వంటి ఎందరో సంస్కర్తలు, మానవతావాదులు జన్మించి, తమ జీవితాలను త్యాగం చేశారు, ఆధునిక భారత నిర్మాణంలో, మార్పుకోసం కులాల కతీతంగా తొలి అడుగులు వేశారు. ఇందులో ముఖ్యంగా, అంటరాని కులం లో పుట్టి, ఆజాతి కోసమే కాకుండా, భారత దేశానికి కూడా తన సేవలందించారు డా. భీంరావ్ రాంజీ అంబేద్కర్.దేశంలోని ప్రతి వ్యక్తి బాబా సాహెబ్ వారి సేవల గురించి, కొంత తెలుసుకోగలిగేలా ఈ సమాచారం అందిస్తున్నాను.. డా. బి. ఆర్. అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 తేదీన అప్పటి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని మౌ కంటోన్మెంట్‌లో (ఇప్పటి మహారాష్ట్రలో, రత్నగిరి జిల్లా, అంబావాడే గ్రామం ) జన్మించాడు. తండ్రి రామ్‌జీ మొలాజీ సక్పాల్ , సైన్యంలో సుబేదార్, తల్లి భీమా బాయి, బాబాసాహెబ్ వివాహం 1906 లో రమాబాయితో జరిగింది, 1907 మెట్రిక్యులేషన్లో ఉత్తీర్ణుడయ్యాడు. అలాగే బొంబాయి విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ తీసుకున్న మొదటి అంటరానివారు అయ్యారు. బాల్యం నుండే కులం వివక్షత లు ఎదుర్కొన్నాడు. అనేక అవమానాలకు గురైనాడు, అదే పట్టుదల గా ఉన్నత చదువుల కోసం శ్రమించాడు. ఈక్రమంలో గైక్వాడ్ మహారాజు ద్వారా డాక్టర్ అంబేద్కర్ చదువుకోవడానికి కొలంబియా విశ్వవిద్యాలయం న్యూయార్క్ వెళ్లారు, అలాగే బారిస్టర్‌గా చదువుకోవడానికి 11 నవంబర్ 1917 లండన్ కు వెళ్లారు, బరోడా మహారాజు ఆస్థానంలో డాక్టర్. అంబేద్కర్‌ను మిలిటరీ సెక్రటరీ పోస్టు స్థానంలో ఉంచారు. అక్కడ తనకు జరిగిన అవమానాలతో మనస్థాపం చెంది, డాక్టర్ అంబేద్కర్ .. ఈ అంటరాని సమాజం కష్టాలను అంతం చేసే వరకు నేను ప్రశాంతంగా కూర్చోను అని తీర్మానం చేశారు.డాక్టర్ అంబేద్కర్ మూక్ నాయక్ అనే పత్రికను తీసుకొచ్చారు, 1923 లో న్యాయవాదిగా ముంబై హైకోర్టు నుండి విధులు ప్రారంభించారు

అంబేద్కర్ తన అనుచరులకు "విద్యావంతులుగా ఉండండి, పోరాడండి, సంఘటితంగా ఉండండి" అని సందేశం ఇచ్చారు,బాబాసాహెబ్ 1928 లో 'లా కాలేజీ ' ప్రొఫెసర్‌గా చేరారు. ముంబైలోని సైమన్ కమిషన్‌లో 1928 లో సభ్యుడయ్యాడు. మహర్ జీతాల బిల్లును 14 మార్చి 1929 న సభలో ప్రవేశపెట్టారు, కాలారామ్ దేవాలయం లో అస్పృశ్యుల ప్రవేశం కోసం 03 మార్చి



1930 న ఉద్యమం జరిగింది, పూనా ఒప్పందం డాక్టర్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీల మధ్య జరిగింది. పూనా ఒప్పందాన్ని 1932 లో చేసుకున్నారు, రౌండ్ టేబుల్ సమావేశానికి డాక్టర్ అంబేద్కర్‌కు 6 ఆగష్టు 1930 ఆహ్వానం వచ్చింది.అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా1935 అక్టోబర్ 13 న నియమించబడ్డారు. ''నేను విద్యావంతులచే మోసపోయాను, వీరు గుమస్తాల గుంపుగా తయారయ్యారన్నాడు, బాబాసాహెబ్ ఈ మాటలు 18 మార్చి 1956 లో ఆగ్రాలో చెప్పి కంటనీరు పెట్టుకున్నాడు. బాబాసాహెబ్ తన అనుచరులకు "నేను ఈ కార్వాను ను చాలా కష్టంతో ఇక్కడికి వరకూ తీసుకొచ్చాను! మీరు చేతనైతే దానిని ముందుకు తీసుకెళ్లండి, లేకపోతే, దాన్ని వెనక్కి వెళ్లనివ్వవద్దు, వున్నచోటే ఉంచండి.." అని చెప్పారు. స్వతంత్ర భారతదేశపు కొత్త రాజ్యాంగాన్ని డాక్టర్..అంబేద్కర్ 2 సంవత్సరాలు 11 నెలల 18 రోజులు సమయంలో అహర్నిశలు శ్రమించి వ్రాసారు, హిందూమతంలో వున్న కుల వ్యవస్థ, వివక్షల కారణంగా విజయదశమి రోజు 14 అక్టోబర్ 1956న దీక్షాభూమి, నాగపూర్ లో సుమారు 10 లక్షల మందితో బౌద్ధమతాన్ని స్వీకరించారు. హిందూ మతాన్ని వదలి పెట్టాడు, విదేశీ మతాలైన ఇస్లాం, క్రైస్తవంలో తాను చేరనన్నాడు, అందుకే భారతీయ బౌద్ధంలో చేరాడు, ఓటు విలువ చెబుతూ 'మీరు రాజు కావడానికి, రాణి కడుపున పుట్టనవసరం లేదు, మీ ఓటు కావాలి" అన్నాడు. అందరికీ ఓటు హక్కు కల్పించాడు, రాజ్యాంగం ద్వారా ఎన్నో సాంఘిక సంస్కరణలు, నూతన చట్టాలు ప్రవేశ పెట్టారు, కులమతాల కతీతంగా ప్రాథమిక హక్కులు, సెక్యూలర్ వ్యవస్థను రూపొందించారు.అందుకే దేశంలో ఏ సంక్షోభం, ఆపద ఎదురైనా రాజ్యాంగం ద్వారా వాటికి పరిష్కారం, రక్షణ లభిస్తోంది. ''నాడు భారత ప్రభుత్వం ప్రపంచంలో "నాలెడ్జ్ సింబల్" బాబాసాహెబ్‌కు భారతరత్న పురస్కారంతో గౌరవించారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక 125 అడుగుల డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహంతో పాటు స్మృతి వనం" 19-01-2024 న విజయవాడ లో ప్రారంభించటం హర్షణీయం.డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, అందరం ఆ బాటలో ఆచరణలో నడవాలి. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, నినాదాలు చేసి , ఆశయాలు వర్ధిల్లాలి అంటూ, పోరాడతాం అని పిడికిలి బిగిస్తే సరిపోదు, ఆత్మ గౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలి. అలాగే దళితులు బౌద్ధమతాన్ని స్వీకరించకుండా, కేవలం మనువాదం పేరుతో హిందూమతాన్ని మాత్రమే వ్యతిరేకిస్తూ, తాను వద్దనుకున్న విదేశీ మతాల్లో మనం ఉంటే, అది అంబేద్కర్ మతవిధానం, ఆశయం కాదని కూడా అంబేద్కర్ వాదులుగా పరిశీలన చేసుకోవాలి. శాస్త్రియత, హేతువాదం, సామాజిక, వాస్తవికత, సకలజన సమాన మానవ ధర్మం అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. కులనిర్మూలన జరగాలి అంటే, కులాంతర వివాహాలు జరగాలి అనేది అప్పటి సామాజిక స్థితి గనుక డా.. అంబేద్కర్ ప్రతిపాదన చేశాడు. కానీ మారిన పరిస్థితుల్లో, అంటే ముందుగా చదువుకున్న అస్పృశ్య స్వజాతి కులాల, ఉపకులాల వారి, మధ్య కూడా పెళ్లిళ్లు జరగాలి. కేవలం ఉన్నతవర్గాల వారే కింది కులాల వారితో పెళ్లిళ్లు చేసుకోవటం మాత్రమే మార్పుకు పరిష్కారం అనటం సరికాదని, మేధావులు గ్రహించాలి. మొదట కిందికులాల వారు కూడా ఐక్యత, సమైక్యత ఉద్యమ శక్తిగా మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఈదేశంలో 'స్వజాతులలోని అఖరు మనిషి' వరకూ అన్నింట్లోనూ సమాన భాగస్వామ్యం, సమవాటా దక్కేలాగా ప్రయత్నం జరగాలి.


పాలకులు చేయాల్సింది :
రాజ్యాంగ పరిరక్షణ, బిరాజ్యాంగబద్ధ పరిపాలన, బిఎస్సి ఎస్టీల సంరక్షణ, సంక్షేమం, అభివృద్ధితో ఆదర్శవంతమైన వ్యవస్థ నిర్మాణం. అపుడే బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్, ఫూలే, పెరియార్, ఎస్.ఆర్.శంకరన్ ల ఆశయాలు, కలలు ఫలిస్తాయి.ఈరోజు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో రాజ్యాంగ నిర్మాత డా..బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా, వారి స్ఫూర్తికి అక్షరాభి నందనలు.
"డా.భీమ్ రావు రాంజీ అంబేద్కర్" ఈ దేశానికి వాస్తుశిల్పిగా, రాజ్యాంగ నిర్మాతగా జనస్మృతిలో చిరస్మరణీయుడు .....



దాసన్నగారి కృష్ణమూర్తి
అనంతపురము

# తస్మాత్.. జాగ్రత్త

ఆరోగ్యమే మహాభాగ్యం. ఆ ఆరోగ్యాన్ని కాపాడటంలో యాంటిబయాటిక్స్ కీలక పాత్ర పోషిస్తాయి. కానీ, వాటినే మితిమీరి వాడితే, విషగుళికలుగా మారుతాయి. మనుషుల ప్రాణాలు తీస్తాయి. 'అతి సర్వత్ర వర్జయేత్..' అంటారే. అలా గన్నమాట! అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహన లోపం కారణంగా ఏడాదికి ఏడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. దశాబ్దకాలంలో 30శాతం వినియోగం పెరిగినట్టు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. ఫలితంగా ఔషధాలను నిరోధించే శక్తి పెరిగిన బ్యాక్టీరియా సోకి (యాంటి మైక్రో బియల్ రెసిస్టెన్స్-ఎఎంఆర్) 2019లో దేశ వ్యాప్తంగా 2,97,000 మంది మరణించారు. మరో 10,42,500 మంది ఎఎంఆర్ సంబంధిత కారణాలతో మృతి చెందారు. ఆ తరువాత సంవత్సరాల్లో కూడా ఈ మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది. నిపుణుల అంచనా ప్రకారం యాంటి మైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి ఏటా కోటి మంది మరణిస్తారని అంచనా! మిగిలిన అన్ని కారణాలతో మంోణించేవారి అందరి సంఖ్యను కలుపుకున్నా ఎఎంఆర్ మరణాల కన్నా తక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. యాంటిబయాటిక్స్ దుష్ప్రభావం దేశంపై ఏ స్థాయిలో ఉందో, భవిష్యత్తులో ఏ స్థాయిలో ఉండబోతోందో అర్థం చేసు కోవడానికి ఈ గణాంకాలే




చాలు! అయినా, కరోనా సమయంలో అజిత్రో మైసిన్‌ను ఇష్టం వచ్చినట్లు వాడేసిన దేశాల్లో మన దేశమూ ఒకటి! 2019లో ది లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్, ఈస్ట్ ఆసియా ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటిబయాటిక్స్ వాడే దేశాల్లో మన దేశానిదే మొదటి స్థానం. ప్రాణాలను కాపాడే ఈ మందులను సరైన పద్ధతుల్లో వాడకపోవడంలో కూడా మనవే అగ్రస్థానంలో ఉన్నాం. వినియోగంలోనే కాదు. ఉత్పత్తిలో కూడా మన దేశానిది మొదటి స్థానమే. డాక్టర్ చిట్టీ కూడా లేకుండా ఎక్కడబడితే అక్కడ యాంటిబయాటిక్స్‌ను విక్రయించే దేశాల జాబితాలోనూ మన దేశం అగ్రస్థానంలో నిలిచింది. మందుల షాపుల్లోనే కాకుండా సూపర్‌బజార్లలో, కొన్ని చోట్ల చిల్లర దుకాణాల్లో కూడా ఇవి లభిస్తుండటం పట్ల సర్వే బృందం విస్మయం వ్యక్తం చేసింది. ఈ తరహా అమ్మకాల్లో ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి వ్యత్యాసం ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాల్లోనూ సరైన పద్ధతుల్లో వీటి వినియోగం జరగడం లేదని నివేదిక పేర్కొంది. 2021 నవంబర్ నుండి ఏప్రిల్ 2022 వరకు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) దేశ వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోనూ, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని వివిధ ఆస్పత్రుల్లో నిర్వహించిన సర్వేలో దేశవ్యాప్తంగా 55శాతం మంది రోగులకు వ్యాధి నివారణకు కాకుండా. కేవలం ముందుజాగ్రత్త చర్యగా యాంటిబయాటిక్స్‌ను ఇస్తున్నట్లు తేలింది. సర్వే నిర్వహించిన 20 ఆసుపత్రుల్లో పదమూడింటిలో 70 శాతం మంది రోగులకు కనీసం ఒక్క యాంటిబయాటిక్ అయినా వాడుతున్నారు. యాంటిబయాటిక్స్‌ను ఎక్కువగా వాడటం వల్ల బ్యాక్టీరియాలు జన్యుపరిణామం చెంది, మందులను తట్టుకునే శక్తిని పొందు తా యి. దీంతో శక్తివంతమైన యాం టిబ యాటిక్స్ వాడాల్సి వస్తుంది. చివరకు వా టిలో కొన్ని ఏ మందులకు లొంగకుండా మనుషుల్ని చంపే శక్తిని కూడా పొం దుతాయి. వీటిని 'సూపర్ బగ్స్' అని పిలు స్తున్నారు. ఈ తరహా 'సూపర్ బగ్స్' బారిన పడుతున్న వారి సంఖ్య కూడా మన దేశం లో గణనీయంగానే ఉంది. సాధా రణంగా ఐసి యుల్లో చికిత్స పొందే ప్రతి పది మంది రోగుల్లో నలుగురికి ఔషధ నిరోధక బ్యాక్టీరియా సోకి ఉంటుందని అంచనా!



## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన అమ్మ ఫౌండేషన్ మల్లునందిని

మధిర జనవరి 18 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో డిప్యూటీ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన శ్రీనిధి విద్యాసంస్థల నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రారంభించిన ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరికీ నూతన సంక్రాతి శుభాకాంక్షలు తెలుపుతూ విద్యాసంస్థల్లో ఇలాంటి కార్యక్రమం చేయడం శుభదినం గా తెలుపుతూ వారికి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 21వ సారి బ్లడ్ డొనేట్ చేసిన టీడీపీ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి



మేడిపల్లి, జనవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన లెజండారి బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో ఉప్పల్ నియోజవర్గం చిలుకానగర్ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి 21వ సారి బ్లడ్ డొనేట్ చేశారు.

# మంచుకురిసే వేళలో ...



'మంచు కురిసే వేళలో
మల్లె విరిసేదెందుకో
మల్లె విరిసే మంచులో
మనసు మురిసేదెందుకో...'

**అంటూ 'అభినందన' సినిమాలో ఆచార్య ఆత్రేయ రచించిన గీతాన్ని గాయకులు ఎస్పి బాలు, ఎస్.జానకి ఎంతో హృద్యంగా ఆలపించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న మంచుతో పల్లెల్లో ప్రకృతి తెరలు వేసుకున్నట్టు కనిపిస్తోంది. ఇలాంటి తరుణంలో ప్రకృతి అందాలను చూడటం ఎంతైనా సరికొత్త అనుభూతే. అయితే ఈ ఆనందాన్ని ఆస్వాదిస్తూనే పండుగకు సొంతూళ్లకు వచ్చిన వారు తిరుగు ప్రయాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.**

దేశవ్యాప్తంగా రోజురోజుకూ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచుతో పరిసరాలు కమ్ముకుపోతున్నాయి. పండగ ప్రయాణాలు చేసేవారి వాహనాలతో రహదారులు రద్దీగా ఉంటున్నాయి. ఎదురుగా ఎవరున్నారనేది కూడా కనిపించనంతగా పొగమంచు కురుస్తోంది.

విపరీతంగా మంచు కురుస్తుంటే డ్రైవింగ్ చేయటం చాలాకష్టం. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరగొచ్చు.



కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలి.

**లో బీమ్ లైట్లే ఉపయోగకరం :** ఎక్కువ కాంతిని ఇస్తాయనే భావనతో చాలామంది వావాహనాలకు హైబీమ్ లైట్లను వాడుతుంటారు. పొగమంచులో ఈ కాంతి కలిసిపోతుంది. లో బీమ్ లైట్లను వినియోగిస్తే ఎదురుగా వస్తున్న వాహనాల డ్రైవర్లకు మీ వాహనం ఎక్కడుందో తెలిసి అప్రమత్తం అవుతారు. మీ వాహనంలో ఫాగ్‌లైట్లు ఉంటే వాటిని ఆన్‌లైన్‌లో ఉంచటం మేలు.

**ఆన్‌లో వార్నింగ్ లైట్ :** వార్నింగ్ లైట్‌ను ఆన్ చేసుకుని ప్రయాణించటం మేలు. వాటివల్ల మనకు ఎదురుగా, వెనుక వైపు వచ్చే వాహనదారులు మన వాహనం డైరెక్షన్‌ను గుర్తించే అవకాశం ఉంటుంది.

**డ్రైవింగ్ నెమ్మదిగా చేయాలి :** అతివేగం చాలా ప్రమాదకరం. ఎందుకంటే తక్కువ విజిబులిటీ కారణంగా ఏదైనా వాహనం ఒక్కసారిగా మీ ముందు కనిపించే అవకాశం ఉంది. దాంతో ప్రమాదం చోటు చేసుకోవచ్చు. వీలైనంత నెమ్మదిగా డ్రైవింగ్ చేయటం మేలు.

**హెచ్చరికలను పాటించాలి :** రాష్ట్ర, జాతీయ రహదారులపై రేడియం లైట్లు అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రోడ్లను రెండుగా విభజిస్తున్న విషయాన్ని గమనించాలి. బ్రిడ్జి, ఇరుకైన రోడ్ల వద్ద అదనపు రేడియం లైటింగ్, తెలుపు, పసుపు రంగుల్లో వార్నింగ్ బోర్డులు ఏర్పాటు చేసినందున వాటిని సరిగా అనుసరించాలి.

**డీఫాగర్‌ను వాడాలి :** వాహనాల అద్దాలపై మంచును కరిగించేందుకు డీ ఫాగర్‌ను వాడాలి. కారు ముందు, వెనుక అద్దాలపై తెల్లగా పేరుకుపోయిన మంచును ఆటోమేటిక్‌గా వేడెక్కేలా చేసి మంచును కరిగించేందుకు ఇవి దోహదపడతాయి.



**స్పీకర్లు, బ్లూటూత్‌లు తగ్గించాలి :** చాలామంది పాటలు వింటూ డ్రైవింగ్ చేసే అలవాటు ఉంటుంది. మ్యూజిక్ సిస్టమ్ సౌండ్‌ను వీలైనంత తక్కువగా ఉంచాలి. అవసరమైతే పూర్తిగా సౌండ్ ఆఫ్ చేసినా మంచిదే.

**తగిన దూరం పాటించాలి :** డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ముందున్న వాహనాలకు తగినంత దూరాన్ని పాటించాలి. ముందున్న వాహనం హఠాత్తుగా ఆగితే వెంటనే అప్రమత్తమయ్యేందుకు తగిన సమయం దొరుకుతుంది. మంచు వేళలో రోడ్లు, టైర్లు జారటానికి అవకాశం ఎక్కువ. టెయిల్ లైట్లు, బ్రేక్ లైట్ల ద్వారా ముందున్న వాహనాలను అనుసరించండి.

**హెడ్‌లైట్లు చెక్ చేసుకోండి :** రాత్రి వేళలో ప్రయాణం చేయాల్సివచ్చినప్పుడు వాహనం హెడ్‌లైట్ల పనితీరును ఒకసారి చెక్ చేసుకోవాలి. ఒక లైట్ మాత్రమే పనిచేస్తుంటే ప్రయాణాన్ని వాయిదా వేసుకోవటమే మంచిది. ఎందుకంటే సింగిల్ హెడ్‌లైట్ కారణంగా వాహనాన్ని టూ వీలర్ అని పొరపాటు పడే ప్రమాదం ఉంది. దాంతో ప్రమాదాలు చోటుచేసుకోవచ్చు.

### వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అలాగే, మంచు కురిసే చలికాలం ఆరోగ్యానికి హాని చేస్తుంది. వృద్ధులు, చిన్నారులు, బాలింతలు ఎక్కువగా అనారోగ్యానికి గురౌతుంటారు. వీరంతా మంచు సమయంలో బయట తిరగకపోవటం మంచిది. చలికాలంలో టైఫాయిడ్, డెంగ్యూ, చికున్‌గున్యా మలేరియా తదితర వ్యాధులు చుట్టుముడుతుంటాయి. చెవులు, ముక్కుకు చలిగాలి వెళ్లకుండా చూసుకోవాలి.



**ఈ జాగ్రత్తలు అవసరం**

- మంచులో ఎక్కువగా బయట తిరగొద్దు
- వీధుల్లో దొరికే ఆహారాలు తినొద్దు
- ఇంట్లో ఏసీలు, కూలర్లు వాడొద్దు
- ఫ్యాన్లు తగ్గించుకుని వాడటం మేలు
- జలుబు, దగ్గు, జ్వరం వస్తే డాక్టరును సంప్రదించాలి
- వేడి వేడి ఆహార పదార్థాలనే తీసుకోవాలి
- దోమలు కుట్టకుండా చూసుకోవాలి
- కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీములకు దూరంగా ఉండాలి
- బైక్‌పై వెళ్తే గ్లౌజులు, స్కార్ఫ్, జర్కిన్, హెల్మెట్ వంటివి వాడాలి
- పోషకాహారం తీసుకోవాలి
- రోగ నిరోధక శక్తిని పెంచే ఫుడ్స్‌ను ఎంచుకోవాలి
- ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.

**– డాక్టర్ బి.ప్రతిభ, సామాజిక ఆరోగ్య కేంద్రం, పొందూరు, శ్రీకాకుళం జిల్లా**



## 20న రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం దశాబ్ది ఉత్సవాలు...



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఏర్పాటు చేసి 10 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగ దశాబ్ది ఉత్సవ వేడుకలను రవీంద్ర భారతి వేదికగా 20 వ తేదీన నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోల్ల సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో పాటు రాష్ట్రనూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, ఆంగ్ల నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని,ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రాజ్యసభ సభ్యులు, బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షులు డా. కె. లక్ష్మణ్, రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీఅధ్యక్షులు అర్. కృష్ణయ్య , సెంట్రల్ కమిటీ చైర్మన్ మరియు మాజీ ఉప లోకాయుక్త జస్టిస్ ఏమ్.శివ రత్నం , జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బి బి పాటిల్, మాజీజహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ , డైరెక్టర్ సాంస్కృతిక శాఖ,తెలంగాణ ప్రభుత్వం మామిడి హరికృష్ణ , ప్రొఫెసర్ కోదండరామ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి 25 లక్షలు 80 % సబ్సిడీ తోరుణం మంజూరు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు,ఎండోమెంట్ డిపార్ట్మెంట్లలో వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు స్థానం కల్పిస్తూ అన్నిప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం వీరశైవ లింగాయత్ లింగ బలిజలను ఓబీసీ కేంద్ర జాబితాలో కలపడానికిఒత్తిడి తీసుకొని రావాలని, కొకాపేటలో భవనం త్వరగతిన పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు శివప్ప, శెట్టి శివ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి దినేష్ పాటిల్, రాష్ట్ర కోశాధికారి కే. రాచప్ప, మహిళ అధ్యక్షురాలు శ్రావణి,ప్రధాన కార్యదర్శి విద్యుత్ లత, అశ్విని, భరత్, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, రఘు, రాజశేఖర్, సోమం శివ, ఉమ మహేశ్వర, మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలూరి తనుష్ కుమార్ నిశ్చితార్థం హాజరైన కాంగ్రెస్ నాయకులు



మధిర జనవరి 18 ప్రజాపాలన ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా నంది గామ పట్టణంలో టి టి డి ఫంక్షన్ హాల్లో మున్సిపాలిటీ లో తూములూరి ఉపేంద్ర కుమారుడు తూములూరి తనుష్ కుమార్ సృజనల నిశ్చితార్థ ఫంక్షన్ కు హాజరై త్వరలో కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఎంపీపీ మెండం లలిత.మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపల్ కౌన్సిలర్ కోన ధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల నాయకులు మొండితోక సుధాకర్ రంగ శ్రీనివాసరావు అనుములు కృష్ణారావు ఐలూరి రంగారెడ్డి బొల్లెద్దు రాజేందర్ పిల్లి రాహుల్ వనిజ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు











**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315













# కదులుతున్న గొర్రెల డొంక

హైదరాబాద్, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి: నాంపల్లిలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఫైల్స్ మాయం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పశు సంవర్ధక శాఖ కేసులను తెలంగాణ ప్రభుత్వం ఏసీబీకి బదిలీ చేసింది. ఫైల్స్ మాయం, నిధుల స్వాహా కేసులను ఏసీబీకి బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గొర్రెల పంపిణీ నిధుల బదిలీల్లో ఉన్నతాధికారుల ప్రమేయం ఉన్నట్లు తేలింది.. ఇప్పటికే పలువురిపై అక్రమాలపై కేసులు నమోదయ్యాయి.. నకిలీ బ్యాంక్ ఖాతాలు తెరిచి మొత్తం రూ.2 కోట్లకు పైగా నిధులు దారిమళ్లించారనే అభియోగాలు అధికారులపై నమోదయ్యాయి.. అయితే ఇదే కేసులో ఇటీవల గచ్చిబౌలి పోలీసులు నలుగురిపై చీటింగ్ కేసు నమోదు చేశారు.. తాజాగా ఈ కేసును ఏసీబీకి బదిలీ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు కాగానే పలుచోట్ల ఫైళ్లు మాయం దగ్ధం కావడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ మాసబ్ ట్యాంక్ లోని పశు సంవర్ధక శాఖ ఆఫీసులోకి అక్రమంగా ప్రవేశించి, సిబ్బంది సహాయంతో బీరువాలో ఉన్న ఫైళ్లను చింపివేసి, కొన్ని ముఖ్యమైన



ఫైల్ను తన కారులో తీసుకెళ్లాడు. ఈమేరకు వాచ్మెన్ మందాల లక్ష్మయ్య ఫిర్యాదుతో పోలీసులు కల్యాణ్, ఆపరేటర్ మోహన్ ఎలిజ, వెంకటేశ్, ప్రశాంత్‌లపై కేసు నమోదు చేశారు. బినామీ పేర్లతో ఖాతాలు తెరిచి రూ.2.08 కోట్ల నిధుల దారి మళ్లింపు, పశు సంవర్ధక భవన్‌లో ఫైళ్ల మాయమైన ఉదంతాలపై పోలీసులు కొంత విచారణ జరిపారు. నిధుల మళ్లింపు వ్యవహారంలో నలుగురు అధికారులు, ఇద్దరు గొర్రెల దళారులపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే పోలీసులు కొంతమేర దర్యాప్తు చేపట్టినా మరింత లోతైన దర్యాప్తు అవసరమని భావిస్తున్న ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పశుసంవర్ధక శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, దళారులు కుమ్మక్కై నిధులను దారి మళ్లించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లుగా పనిచేస్తున్న రవికుమార్, ఆదిత్య కేశవ్‌సాయి, రంగారెడ్డి జిల్లాకు చెందిన మరో ఇద్దరు అధికారులు, కాంట్రాక్టర్లు, దళారులు కలిసి గతేడాది ఆగస్టు 13 నుంచి 23 మధ్యకాలంలో ఏపీలో పర్యటించారు. 18 మంది రైతుల నుంచి 133 యూనిట్లు (2,793 గొర్రెలు) సేకరించారు. వాస్తవానికి గొర్రెలు విక్రయించిన ఏపీ రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేయాల్సి ఉంది. కానీ అలా చేయకుండా దళారులకు చెందిన బినామీ ఖాతాల్లోకి రూ.2.08 కోట్లు మళ్లించారు. డబ్బులు రాకపోవటంతో ఏపీ రైతులు కాంట్రాక్టర్‌ను నిలదీశారు. పశు సంవర్ధక శాఖ డైరెక్టరేట్‌లో ఆరా తీయగా డబ్బుల చెల్లింపు పూర్తయినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో కాంట్రాక్టర్ వెళ్లి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పశుసంవర్ధక శాఖ ఏడీలు రవికుమార్, ఆదిత్య కేశవ్ సాయితోపాటు ఇద్దరు దళారులపై ఐపీసీ సెక్షన్లు- 406, 409, 420 ప్రకారం గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కల్యాణ్ కుమార్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ కార్యాలయానికి వెళ్లి కీలక ఫైళ్లను చించేసి, కాగితపు ముక్కలను బస్తాలో మూటగట్టుకొని తన కారులో వేసుకొని వెళ్లినట్లు ఆరోపణలు వచ్చాయి. రాష్ట్రంలోని గొల్ల-కురుమలకు రూ.75 వేలు చేతిలో పెట్టి యూనిట్లు కాజేసిన సంఘటనలు, గొర్రెలతో లబ్ధిదారుల ఫొటోలు తీయించి, వాహనాల్లో తీసుకెళ్లి, రైతులతో ఒప్పందం చేసుకొని, మళ్లీ అవే వాహనాల్లో తిరిగి జీవాలను తీసుకెళ్లిన ఉదంతాలు కోకొల్లలుగా జరిగాయి. 20 గొర్రెలు, ఒక పొట్టేలుకు బదులుగా చిన్నవి, నాణ్యత లేని, రోగాల బారిన పడిన జీవాలను కూడా రైతులకు అంటగట్టారు. గొర్రెల రీ-సైక్లింగ్ అక్రమ రవాణాపై అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పశు సంవర్ధక శాఖకు చెందిన 24 మంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఏసీబీ విచారణలో ఇవన్నీ వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# పవర్ ..వార్...




హైదరాబాద్, జనవరి 18, ప్రజాపాలన ప్రతి నిధి: తెలంగాణలో విద్యుత్ విషయంలో హైవోల్టేజ్ రాజకీయాలు జోరందుకున్నాయి. విద్యుత్ విషయంలో కేసీఆర్ సర్కార్ అంతా పైన పటారం లోన లొటారం అన్న చందంగా వ్యవహరించిందని విద్యుత్ సంస్థల సంక్షోభాన్ని దాచిపెట్టి గొప్పలకు పోయిందని రేవంత్ రెడ్డి సర్కార్ ధ్వజమెత్తింది. ఈ మేరకు విద్యుత్ రంగంపై శ్వేతపత్రాన్ని సైతం విడుదల చేసి బీఆర్ఎస్ పాలన నిర్వాకాన్ని బయటపెట్టే ప్రయత్నం చేసింది. దీంతో ఇరు పార్టీల మధ్య కరెంట్‌పై పవర్ ఫుల్ డైలాగ్ వార్ నడిచింది. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్ నగరంలో పవర్ కట్స్‌పై అధికారులు చేసిన ప్రకటన మరోసారి ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది.రాబోయే సమ్మర్ డిమాండ్ ను ఎదుర్కొనేందుకు టీఎస్ ఎస్పీడీసీఎల్ సబ్ స్టేషన్ల మరమ్మతులకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు జనవరి 17 నుంచి ఫిబ్రవరి 10 వరకు జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో 15 నిమిషాల నుంచి 2 గంటల పాటు నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు షెడ్యూల్ వివరాలను విడుదల చేశారు.దీంతో ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య సోషల్ మీడియాలో మాటల తూటాలు పేలుతున్నాయి. కాంగ్రెస్ వస్తే పవర్ కట్ ఉంటుందని గతంలోనే కేసీఆర్ చెప్పారని బీఆర్ఎస్ మద్దతుదారులు వ్యాఖ్యలు చేస్తుంటే ఈ కామెంట్స్‌కు కాంగ్రెస్ మద్దతుదారులు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. అధికారులు విడుదల చేసిన షెడ్యూల్‌లో స్పష్టంగా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించేందుకే ఏరియాల వారీగా పవర్ కట్ చేస్తున్నట్లు పేర్కొన్నారని అయినా బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడుతున్నారు

# కోదండరామ్, ఆమీర్ ఆలీఖాన్ కు బ్రేక్...


హైదరాబాద్, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి: గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి గవర్నర్ తమిళిశై సౌందరరాజన్ షాకిచ్చారు. ఆ ఎమ్మెల్సీల భర్తీపై ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించేది లేదని తెలిపింది. వాటిపై ఇప్పటికే కోర్టులో కేసు ఉందని ఆ కేసు పరిష్కారం అయిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. రాజ్ భవన్ ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ చేయాలని అనుకుంటున్న కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలినట్లయింది. దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ గత జూలైలో బీఆర్ఎస్ మంత్రిమండలి తీర్మానం చేసింది. ఈ నిర్ణయాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై పది రోజుల కిందట విచారణ జరిగింది. హైకోర్టులో





శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ, ఆర్టికల్ 171 ప్రకారం క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీలు లేదని హైకోర్టు దృష్టికి తెచ్చారు. అయితే ఆర్టికల్ 361 ప్రకారం పిటిషనర్ల పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరుపు కౌన్సిల్ కోర్టుకు తెలిపారు. ఇరువాదనలు విన్న న్యాయమూర్తి పిటిషన్ అర్హతపై వాదనలు వింటామంటూ తదుపరి విచారణ జనవరి 24కు హైకోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణ 24వ తేదీన జరగనుంది.తెలంగాణ మంత్రి మండలి కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ పేర్లను సిఫార్సు చేసింది. అయితే వారిని నామినేట్ చేసేందుకు గవర్నర్ అంగీకరించకుండా వాటిని తిరస్కరించారు..వీరిద్దరి పేర్లను తిరస్కరించడానికి గల కారణాలను కూడా ఆమె చెప్పారు. దాసోజు, కుర్రాలు రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే వారు ఎలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లుగా వెల్లడి కాలేదన్నారు. నామినేటేడ్ పోస్ట్‌లకు నిర్ధారించిన అయిదు రంగాలలోనూ ఈ ఇద్దరు అభ్యర్థులులేరని గవర్నర్ పేర్కొన్నారు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నవారిని సిఫార్సు చేయాలని సూచించారు. అటువంటివారి పేర్లను పంపితే ఆమోదిస్తానని తమిళి సై తెలిపారు.అయితే ఆ తర్వాత మరో ఇద్దరి పేర్లను కేసీఆర్ రాజ్ భవన్‌కు పంపలేదు. ఈ లోపు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రెండు గవర్నర్ స్థానాలు ఖాళీగా ఉన్నందున కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను సిఫారసు చేయాలని అనుకున్నారు. కానీ కోర్టులో కేసు తేలే వరకూ ఏ సిఫార్సులు అంగీకరించేది లేదని గవర్నర్ ముందుగానే చెప్పడంతో ... ఆ రెండు స్థానాల భర్తీ ఇప్పుడల్లా ఉండదని తేలిపోయింది.

# యాదాద్రిలో అవిశ్వాసాలు




నల్గొండ, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి: భువనగిరి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం రోజుకో మలుపు తిరుగుతోంది. అవిశ్వాస తీర్మానం పెట్టాలని గత నెలలో కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేసిన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టర్ హనుమంతు జెండాగే ఈనెల 23వ తేదీన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు నోటీసులు అందజేశారు. కాగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చైర్మన్ పదవి కాంగ్రెస్‌కు వెళుతుందేమోనని గ్రహించి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ రాజీనామా పర్వానికి తెర లేపారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల పదవి కాలం 9 నెలలు ఉండటంతో అవిశ్వాసం పై కోర్టును ఆశ్రయించారు. కోర్టు వాళ్ళ స్టే పిటిషన్‌ను కొట్టివేయడంతో అవిశ్వాసానికి ముందే రాజీనామాలు చేయాలని నిర్ణయించుకున్నారు. బుధవారం చైర్మన్, వైస్ చైర్మన్‌లు వారి రాజీనామా పత్రాలను జిల్లా కలెక్టర్‌కు అందజేయాల్సి ఉండగా వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు రాజీనామా చేయకపోవడంతో రాజీనామా పర్వం పై సందిగ్ధత నెలకొంది. అవిశ్వాస తీర్మానం కౌన్సిల్ మీటింగ్ లోపు రాజీనామా చేస్తారా....? కౌన్సిల్ మీటింగ్‌కు వెళ్తారా అనే అంశంపై ఇంకా క్లారిటీ రాలేదు.అవిశ్వాస తీర్మానం నెగ్గితే పదవీ గండం ఉందని గమనించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లతో రాజీనామా చేయించాలని నిర్ణయించారు. రాజీనామాల తర్వాత కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి బుజ్జగించాలని యోచించినట్టు తెలుస్తుంది. రాజీనామాలు చేసిన, అవిశ్వాస తీర్మానం నెగ్గిన బీఆర్ఎస్ పార్టీకే చైర్మన్ పదవి దక్కించుకోవాలని శేఖర్ రెడ్డి కౌన్సిలర్లకు సూచించినట్లు సమాచారం. ఏది జరిగిన బీఆర్ఎస్ చైర్మన్ పదవి 30వ వార్డు కౌన్సిలర్ ఖాజా అజీముద్దీన్ దక్కడానికి ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. చైర్మన్ పదవి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేజిక్కించుకోవాలని చేస్తున్నప్పటికీ వైస్ చైర్మన్ మాత్రం బీజేపీ,, కాంగ్రెస్ దక్కించుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. భువనగిరి మున్సిపాలిటీలో మొత్తం 35 వార్డులకు గాను విశ్వాసానికి 31 మంది కౌన్సిలర్లు మద్దతు తెలుపుతున్నారు. అవిశ్వాస తీర్మానం అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ కీలకం కానున్నాయి. ఎలాగైనా వైస్ చైర్మన్ పదవి దక్కించుకోవాలని బీజేపీ పార్టీ నుంచి రత్నపురం బలరాం ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. చైర్మన్ పదవి కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

# ఆ నియోజకవర్గాలపై ఫోకస్

హైదరాబాద్, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి: లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో కేంద్రంలోని అధికార భారతీయ జనతా పార్టీ ఇప్పటికే సన్నాహాలను ప్రారంభించింది. మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వ్యూహాలను రచిస్తోంది. 400లకు పైగా సీట్ల టార్గెట్ తో ముందుకువెళుతోంది. అయితే, దేశ వ్యాప్తంగా పార్టీ బలహీనంగా ఉన్న పార్లమెంట్ నియోజకవర్గాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆ నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు చెందిన నేతలకు కాషాయ పార్టీ జెండా కప్పేందుకు, పెద్ద ఎత్తున చేరికలను మొదులుపెట్టేందుకు కమలనాథులు కసరత్తు మొదలు పెట్టారు. తెలంగాణలో కూడా ఆ పనిలో ఉన్నారని పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది. రిజర్వ్డు, వీక్ నియోజకవర్గాల్లో స్పెషల్ ఫోకస్ పెట్టిన కమలం పార్టీ అధిష్టానం.. తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని రికార్డ్ సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటికే.. 400 సీట్లకు పైగా పార్లమెంట్ సాధించాలని కిందిస్థాయి నేతలకు దిశానిర్దేశం చేసిన పార్టీ.. ఆ రకంగా ప్లాన్ చేస్తోంది. అయితే, పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా ఆయా పార్లమెంట్ స్థానాల పరిధిలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పార్లమెంట్ ప్రవాస యోజన కార్యక్రమాన్ని చేపట్టిన పార్టీ ఈ నియోజకవర్గాల బాధ్యతలను కేంద్ర మంత్రులకు అప్పగించింది. వారు తమకు కేటాయించిన నియోజక వర్గాల్లో రెగ్యులర్ గా పర్యటిస్తున్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఇప్పటివరకు గెలువని, బలహీనంగా ఉన్న 160 నియోజక వర్గాలను గుర్తించింది. ఇందులో తెలంగాణవి కూడా 14 నియోజకవర్గాలు ఉన్నాయి. బీజేపీ తెలంగాణలో కూడా రిజర్వ్డ్, వీక్ గా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నియోజక వర్గాల్లో పార్టీ నుంచి బలమైన అభ్యర్థి లేకుంటే ఇతర పార్టీల్లో ఉన్న బలమైన వ్యక్తిని పార్టీలో కి తీసుకువచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. జాతీయ స్థాయిలో ఈ నియోజకవర్గాల్లో జాయినింగ్స్ కోసం జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తవ్డే నేతృత్వంలో ఓ కమిటీని కూడా పార్టీ వేసిందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వరంగల్, పెద్దపల్లి, జహీరాబాద్, నాగర్ కర్నూల్, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ లాంటి నియోజకవర్గాల్లో బలమైన నేతలను పార్టీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం? ప్రస్తుత ఎంపీలను, మాజీ ఎంపీలను, ఆ నియోజకవర్గం మొత్తం మీద ప్రభావం చూపే వ్యక్తులపై కమలం పార్టీ కన్నేసిందనే ప్రచారం జరుగుతోంది. అయితే, తెలంగాణలో చేరికల కమిటీని ఆ పార్టీ రీవైజ్ చేసింది. ఇప్పటికే ఒకరిద్దరు సిట్టింగ్ ఎంపీలు బీజేపీ టచ్ లో ఉన్నట్టు సమాచారం.. ఇలా చేరికలతోపాటు.. కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను కూడా ముందుగానే ప్రకటించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

# కెనడాకు తగ్గిన విద్యార్థులు



హైదరాబాద్, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి: భారత్, కెనడాల మధ్య దౌత్యపరమైన విభేదాలు తలెత్తడంతో.. కెనడా వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. వాళ్లకు ఇచ్చే స్టడీ పర్మిట్ల సంఖ్యను కెనడా గణనీయంగా తగ్గించేసింది. 2023లో డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కేవలం 14,910 పర్మిట్లను మాత్రమే జరీ చేసింది. అంతకు ముందు ఈ సంఖ్య 1,08,940గా ఉంది. అంటే దాదాపు 86 శాతం భారతీయ విద్యార్థులు తగ్గిపోయారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య భారతీయ ఏజెంట్లు ఉన్నారని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఇటీవల ఆరోపణలు చేయడంలో ఇరుదేశాల మధ్య దౌతపరమైన విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఉన్న రాయబారులను తగ్గించుకోవాలి అని భారత్ కెనడాకు సూచించింది. దీంతో కెనడా 41 మంది దైత్యాధికారులను తమ స్వదేశానికి పిలిపించింది. ఇలాంటి తరుణంలో పెద్ద సంఖ్యలో స్టడీ పర్మిట్లను ప్రాసెస్ చేయడం కుదరని.. కెనడా ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.భవిష్యత్తులో ఈ స్టడీ పర్మిట్లను జారీ చేసే సంఖ్య కూడా గణనీయంగా పెరిగే సంకేతాలు కనిపించడం లేవన్నారు. ఇదిలాఉండగా.. కెనడాలో చదువుకోవడానికి వెళ్లే విదేశీ విద్యార్థుల్లో భారతీయులే ఎక్కువగా ఉంటారు. 2022లో 22,835 స్టడీ పర్మిట్లు జారీ చేశారు. ఇందులో 41 శాతం భారత విద్యార్థులే దక్కించుకున్నారు. మరో విషయం ఏంటంటే కెనడాలోని యూనివర్శిటీలకు విదేశీ విద్యార్థులు రావడమే ప్రధాన ఆదాయ వనరు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారతీయ ఏజెంట్లే కారణమంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన నిరాధార ఆరోపణలు ఇరు దేశాల మధ్య తీవ్ర విభేదాలను రాజేసిన విషయం తెలిసిందే. దీంతో దిల్లీలోని తమ రాయబారులను భారీ సంఖ్యలో తగ్గించుకోవాలన్న భారత ప్రభుత్వ సూచన మేరకు కెనడా 41 మంది దౌత్యాధికారులను వెనక్కి తీసుకుంది.ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో స్టడీ పర్మిట్లను ప్రాసెస్ చేయడం కుదరడం లేదని ఆ దేశ ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. సమీప భవిష్యత్తులో పర్మిట్ల జారీ గణనీయంగా పెరిగే సంకేతాలూ కనిపించడం లేదని పేర్కొన్నారు. అలాగే విదేశీ విద్యార్థుల వలసలు కూడా ఎక్కువగా పెరిగిపోయాయని.. దీనివల్ల కెనడాలో నిరుద్యోగం, ఇళ్ల కొరత సమస్యలు కూడా తలెత్తుతున్నాయని కూడా మిల్లర్ ఇటీవల అన్నారు. అందుకే తమ దేశంలో ఉండే విదేశీ విద్యార్థులప పరిమితి విధించే ఆలోచనలో ఉన్నట్లు పేర్కొన్నా

# ఆరు గ్యారంటీల స్టేటస్ తెలుసుకోండి..

హైదరాబాద్, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి:ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకుఆరు గ్యారంటీల స్టేటస్ తెలుసుకోండి.. రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ప్రజా పాలన పేరుతో ఇప్పటికే ప్రజల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరి ంచింది. ప్రత్యేకంగా అధికారులను నియమించి.. కౌంటర్లు ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులను స్వీకరించింది. దరఖాస్తులను స్వీకరించడం మాత్రమే కాకుండా వాటిని ఆన్లైన్ చేసే పనిని కూడా వేగంగా ప్రారంభించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ ప్రక్రియ పూర్తయినట్టు అధికారులు చెబుతున్నారు. అయితే గతంలో ఏదైనా ప్రభుత్వ సంక్షేమ పథకానికి దరఖాస్తు చేసుకుంటే.. దానికి సంబంధించిన స్టేటస్ తెలుసుకునే అవకాశం ప్రజలకు ఉండేది కాదు. కానీ గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా ఉ ండేందుకు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా వినూత్నమైన విధానాలకు శ్రీకారం చుట్టింది.ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలకు దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. వాటిని ఆన్లైన్ చేయడం పూర్తి చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో అత్యంత తెలివిగా వ్యవహరిస్తోంది. దరఖాస్తులకు సంబంధించి స్టేటస్ చెక్ కోసం నేరుగా ప్రజలకే అవకాశం ఇచ్చింది.. ప్రజాపాలన అభయ




హస్తం వెబ్సైట్లో అప్లికేషన్స్ స్టేటస్ విండో ఓపెన్ చేసింది. ప్రజలు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకున్న సమయంలో తమకు ఇచ్చిన రిసిప్ట్ నెంబర్ ఎంటర్ చేసి తమ ప్రజాపాలన అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. ఆ లింకు ద్వారా దరఖాస్తు స్థితి తెలుసుకోవచ్చు. దరఖాస్తు నెంబర్ ఎంటర్ చేసి దాని కిందనే ఉన్న క్యాప్చా ఎంటర్ చేయాలి. ఆ తర్వాత వ్యూ స్టేటస్ పై క్లిక్ చేస్తే దరఖాస్తు ఇది తెలుస్తుంది. బుధవారంతో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ముగిసింది. ఇక ఈ దరఖాస్తులను డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రభుత్వం అధికారుల ఆధ్వర్యంలో ప్రజల నుంచి స్వీకరించింది. ఎనిమిది రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఒకటి పాయింట్ ఒకటి ఒకటి ఎనిమిది రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఒకటి పాయింట్ ఒకటి ఎనిమిది రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 1.11 కోట్ల దరఖాస్తులు వచ్చాయి. అభయ హస్తం గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు, ఇతర పథకాలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు వచ్చాయి.ఇక ఈ ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి ప్రభుత్వం ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ సబ్ కమిటీకి చైర్మన్ గా ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రభుత్వం నియమిం చింది. సభ్యులుగా మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ను నియ మించింది. వీరు ఆరు గ్యారెంటీల అమలును నోడల్ అధికారుల సహాయంతో పర్యవే క్షిస్తుంటారు. అర్హులైన అందరికీ ఈ పథకాలు వర్తించే లాగా చర్యలు తీసుకు ంటారు. ప్రతిపక్షాలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో 6 గ్యారంటీల అమ లును పకడ్బం దీగా చేపట్టాలని ప్రభుత్వం యోచి స్తోంది. దరఖాస్తుల ప్రక్రియ ను ఎనిమిది రోజుల్లో ముగించిన ప్రభు త్వం.. అనివార్య కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేని ప్రజలకు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి అవకా శం కల్పించింది. ఆ కాల పరి మితిలో ప్రభుత్వం ప్రకటించిన ఆ రు గ్యారెంటీలకు సంబంధించి దర ఖాస్తు చేసుకోవచ్చని సూచి ంచింది.

# పులులు కొట్టుకొని చనిపోయాయా...!



హైదరాబాద్ జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి: కుమ్రం భీం ఆసిపాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని దరిగాం అడవుల్లో రెండు పులులు మృత్యువాత పడిన ఘటనలో బాధ్యులైన నలుగురు అధికారులపై ఆటవీశాఖ చర్యలు తీసుకుంది. కాగజ్ నగర్ ఈఆూ టి.వేణుబాబు, ఈఖీూ వేణుగోపాల్ తో పాటు ఆ.ఎ.ఖీ.ూ. పోశెట్టి, ఈబా శ్రీకాంత్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ నలుగురు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, పులులు మృతి చెందడంతో పాటు అటవీ భూమిలో తాజా ఆక్రమణలు జరిగాయని అటవీశాఖ నిర్ధారించింది. పులులను కాపాడుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వాటి కదలికల్ని ఎప్పటికప్పుడు గమనించే ట్రాకర్లకు 10 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం జరిగిందని తేలింది. అందుకే రెండు పులుల మరణానికి కారణాలకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ సీసీఎఫ్ శాంతారాం ఈ నెల 15వ తేదిన పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియాల్ కు నివేదిక ఇచ్చారు. ఈఆూ, ఈఖీూ లను సస్పెండ్ చేయాలని సూచించారు. దీంతో ఈ నలుగురిని సస్పెండ్ చేశారు. రెండు పెద్దపులుల మరణానికి అధికారుల నిర్లక్ష్యం, వైఫల్యమే కారణమని శాంతారాం నివేదికతో స్పష్టమైంది. పులుల పర్యవేక్షణకు ఎం-స్ట్రైప్ డేటాను అధికారులు సరిగా పంపలేదు. పులులపై విషప్రయోగం ఒక్కరోజులో జరిగింది కాదు. అవి తిరిగే ప్రాంతాల్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఘటనలకు మూడు వారాల ముందు నేను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఇచ్చిన సూచనలు, ఆదేశాలను ఈఆూ, ఈఖీూ విస్మరించారు. పెంచికల్ పేటలో పులులు తిరిగే ప్రాంతంలో గడిచిన రెండు, మూడు నెలల్లో కొత్తగా జరిగిన ఆటవీ ప్రాంత ఆక్రమణల్ని నిరోధించలేదు. అటవీ ప్రాంతంలో అక్రమంగా షెట్రోల్ బంక్ నిర్మించినా అడ్డుకోలేదు. నాటిన మొక్కల నిర్వహణకు సంబంధించి చేయని ఖర్చులకు లెక్కలు చూపారు. టైగర్ ట్రాకర్ల వేతనాల బిల్లులను చాలా అలస్యంగా పంపించారు.అటు అడవి, ఇటు వన్యప్రాణుల సంరక్షణలో ఈఆూ, ఈఖీూ లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే రెండు పులులు మరణించాయని తన నివేదికలో శంతారామ్ స్పష్టం చేశారు. పులులు సంచరించే ప్రాంతంలో తాజా ఆక్రమణలపై ఆయన హెచ్చరించినా ఈఆూ దిద్దుబాటు చర్యలు చేపట్టలేదు. పుణుల ప్రాణాలకు కలిగే ముప్పును నివారించడంలో అంతులేని నిర్లక్ష్యం కనబరిచారు. పులులు చనిపోయిన మూడు నాలుగు రోజుల తర్వాత.. అది కూడా పశువుల కాపరులు చెబితే తప్ప అటవీశాఖకు సమాచారం తెలియకపోవడం నిర్లక్ష్యం తీవ్రతకు అద్దం పడుతోంది. మొదటి పులి మరణాన్ని రెండు పులుల మధ్య జరిగిన పోరాటం కారణంగానే అంటూ చేసిన ప్రకటనతో తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు అధికారులు ప్రయత్నించడం గమనార్హం. కాగా, పులులు మరణించిన సమయంలో అక్కడ పనిచేసే బేస్ క్యాంపు సిబ్బందిని కొందరు అధికారులు తమ వ్యక్తిగత పనుల నిమిత్తం వాడుకోవడం లాంటి చేష్టలు బయటకొచ్చాయి. ఇకపై ఎలాంటి అశ్రద్ధ చేయకుండా అందరు అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని అన్నారు.

# అక్రమార్కులపై కొరడా




కరీంనగర్, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి:భూదందాగాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టే పనికి శ్రీకారం చుట్టారు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు. కరీంనగర్లో వేళ్లూనుకున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించే పనిలో నిమగ్నం అయ్యారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన 'సిట్' కార్య రంగంలోకి దిగింది. సిట్ చేపట్టిన ఫస్ట్ ఇన్వెస్టిగేషన్ కేసులో ఇద్దరి అరెస్ట్ జరగడంతో కరీంనగర్ అక్రమార్కుల్లో దడ మొదలైంది. బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ తోట రాములు, చీటీ రామారావులను వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో నిమ్మశెట్టి శ్యాం అనే మరో వ్యక్తిపైనా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.కరీంనగర్ భగత్ నగర్లోని కొత్త రాజిరెడ్డి అనే వ్యక్తికి చెందిన భూమి విషయంలో చీటి రామారావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు జోక్యం చేసుకుని తనను ముప్పు తిప్పలు పెడుతున్నారని ఆరోపించారు. బాధితుని ఆరోపణలపై అప్పటి అధికారులు నిందితులపై చర్యలు తీసుకోవడంలో మీనామేషాలు లెక్కించారు. ఈ వ్యవహారంపై తనకు న్యాయం చేయాలంటూ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేసినా అధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. దీంతో బాధితుడు రాజిరెడ్డి మీడియా ముందుకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకున్నా ఫలితం లేకుండా పోయింది. తాజాగా కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతిని కలిసి బాధితుడు తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించాడు. దీంతో ఈ కేసు పూర్వాపరాలు పరిశీలించిన పోలీసు అధికారులు బీఆర్ఎస్ కార్పొరేటర్ తోట రాములు, చీటి రామారావు, నిమ్మశెట్టి శ్యాంలపై ఐపీసీ సెక్షన్ 447, 427 తీ/లి 34లలో కేసు నమోదు చేశారు. ఇందులో కార్పొరేటర్ తోట రాములు, చీటి రామారావులను బుధవారం అరెస్ట్ చేసినట్టు కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తెలిపారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన భూ దందాల విషయంలో పోలీసులు ఫిర్యాదు రాగానే హడావుడిగా కేసులు నమోదు చేయడం లేదు. బాధితులు ఇచ్చిన ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్రమార్కులు ఏ విధంగా బలయ్యారు అన్న వివరాలను సేకరిస్తున్నారు. బాధితులు ఇచ్చిన ఆధారాలను క్రాస్ చెక్ చేసుకుని సరైనవేనని నిర్ధారించుకున్న తరువాతే క్రిమినల్ చర్యలు తీసుకుంటున్నారు.భూదందాలకు సంబంధించిన ఘటనల్లో బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల విషయంలో పోలీసు విభాగానికి చెందిన అధికారులు ఏం చేశారన్న కోణంలో కూడా సిట్ ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. గతంలో ఫిర్యాదు చేసిన ఎదో ఒక వంక చూపించి బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరించిన వారి గురించి కూడా ఆరా తీస్తున్నట్టుగా తెలుస్తోంది. బాధితుల నుంచి వివరాలు తీసుకున్న తరువాత సదరు అధికారులు ఏలాంటి చర్యలకు పూనుకున్నారు. నిందితుల పక్షాన ఏ విధంగా నిలిచారు అన్న విషయాలను తెలుసుకుంటున్నట్టు సమాచారం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కూడా శాఖాపరంగా చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్టుగా తెలుస్తోంది. అటు అక్రమాలకు పాల్పడిన వారిని, ఇటు వారికి కొమ్ము కాసిన అధికార యంత్రాంగాన్ని కూడా బాధ్యులను చేసినట్టయితే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావని ఉన్నతాధికారులు భావిస్తున్నట్టు సమాచారం.

## ఫ్రీ కరెంట్ కండిషన్ ఇలా...


మెదక్, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో ఆరు గ్యాంటరీల అమలుకు కేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇందులో రెండు హామీలను ఇప్పటికే అమలు చేస్తోంది. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలవుతోంది. డిసెంబరు 9న ప్రారంభమైన ఈ పథకానికి మహిళల నుంచి ఆదరణ లభిస్తోంది. ఉచిత ప్రయాణం బాగుంది కానీ, ఉ చితం విద్యుత్ ఎప్పుడు అమలు చేస్తారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ హామీల్లో గృహజ్యోతి పథకం కీలకమైంది. అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో ఈ హామీ కూడా ఓటర్లను బాగా ఆకర్షించింది. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. మేనిఫెస్టోలో చేర్చింది. ఇది అమలైతే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది లబ్ధి పొందుతారు. ఎప్పటి నుంచి గృహజ్యోతి ప్రారంభిస్తారు అని చాలా మంది ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన నేపథ్యంలో ఈనెలలోనే అమలు చేస్తారా లేక వచ్చే నెలలో ప్రారంభిస్తారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఎన్నికల ప్రచారంలో భాగంగా కరెంటు బిల్లులపై పలు సందర్భాల్లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. అధికారంలోకి వస్తే డిసెంబర్ నుంచే విదాఉ?యత్ బిల్లులు మాఫీ చేస్తామని ప్రకటించారు. కానీ అమలు కాలేదు. జనవరిలో కూడా అమలయ్యే అవకాశం కనిపించడం లేదు. పథకం ప్రారంభానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇదిలా ఉండగా పాత విద్యుత్ బకాయిలు చెల్లించిన వారికే ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇటీవల ప్రజాపాలనలో లక్షల సంఖ్యలో దరఖాస్తులు సబ్సిడీ విద్యుత్ కోసం వచ్చాయి. దీనిని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ఇప్పటి వరకు బిల్లులు క్లియర్ చేపించాలని చూస్తోంది. ఒక్క హైదరాబాద్ నగరంలోనే రూ.6 కోట్ల విద్యుత్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో పాత బకాయిలు చెల్లించిన వారికే ఉ చితం విద్యుత్ అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. బకాయి లేనివారినే గృహజ్యోతి పథకానికి ఎంపిక చేస్తారని సమాచారం

# రైతులకు శాపంగా కలుపు మొక్కలు



వరంగల్, జనవరం 18, ప్రజాపాలన ప్రతినిధి: రైతుల పాలిట పార్థేనియం కలుపు మొక్క శాపంగా మారింది. పంట దిగుబ డికి గండి కొట్టడంతో పాటు మనుషులను శ్వాసకోశ సంబంధిత రోగాల భారీన పడేలా చేస్తుంది పార్థేనియం మొక్క. ఈ మొక్క పంట పొలాల్లో విచ్చలవిడిగా పెరిగి రైతుల పంటలను నాశనం చేస్తుంది. ఇదిగో ఇక్కడ చూడ్డానికి తెల్లపూలతో అందంగా, వయ్యార ంగా ఉన్న ఈ మొక్క పేరే పార్థేనియం మొక్క. దీనిని రైతులు ముక్కుపుల్ల వనం, వయ్యారిభామ మొక్కగా పిలుస్తారు. ముక్కుపు ల్లవనంగా రైతుల భాషలో ఎక్కువగా ప్రాచుర్యంలో ఉంది. ఎందుకంటే దీని పువ్వులు ముక్కుపుల్ల ఆకారంలో ఉండడంతో ముక్కు పులవనంగా రైతులు పిలుస్తు ంటారు. కలుపు మొక్కల్లో ప్రధా నమైన కలుపు మొక్క వయ్యా రిభామ.ఈ కలుపు మొక్క రైతుల పంటలను నాశనం చేస్తుంది. పంట పొలాల్లో విచ్చ లవిడిగా పెరిగి పంట దిగుబడికి అడ్డుకట్ట వేస్తుంది. వయ్యారిభామ ఒక్క మొక్క కొన్ని లక్షల విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. దీని విత్తనాలు భూమి పై పడితే లక్షల్లో మొక్కలు మొలిచి పంట రూపంలో కనిపిస్తుంది. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలతో పాటు పొలంగట్లపై విస్తారంగా మొలిచి రైతుల పంటలను నాశనం చేస్తుంది. ఈ మొక్కను అరికట్టడానికి రైతులు ఎంత ప్రయత్నం చేసిన సాధ్యం కావడం లేదు.కాలంతో సంబంధం లేకుండా వయ్యారిభామ మొక్క పంట పొలాల్లో విస్తారంగా పెరుగుతుంది. ఈ మొక్క అనేక పంట తెగుళ్లకు స్థావరంగా మారుతుంది. అనేక తెగుళ్ల వయ్యారిభామ మొక్క పువ్వుల నుంచి తెగుళ్ల వ్యాప్తికి కారణం అవుతుంది. రైతులు ఈ కలుపు మొక్కను పీకేసి తగల పెట్టడం జరుగుతుంది. దీని నివా రణకు రైతులు ఎన్ని ప్రయ త్నాలు చేసినా ఫలితం లేకుండా పోతుంది. వయ్యారిభామ మొక్క పంట దిగుబడితోపాటు మను షులపై తీవ్ర దుష్ప్రభావాలను చూపుతుంది. ఈ మొక్క శ్వాసకోశ వ్యాధులకు కారణమం అవుతుంది. దీని పుప్పొడి మూడు కిలోమీటర్లు వ్యాపి ంచి మనుషులు అనేక అలెర్జీల బారిన పడేలా చేస్తుంది. పశువులకు సైతం అనేక అలర్జీలకు కారణ మవుతుంది.. వయ్యారిభామ కలుపు మొక్క. పంటకు తీవ్రహాని చేస్తుందని దీనిని కోసి దగ్ధం చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట దిగుబడికి అడ్డంకిగా మారడంతోపాటు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. మరో రైతు మాట్లాడుతూ కలుపు మొక్కలకు కొట్టే గడ్డి మందు కొట్టిన ఈ మొక్క చనిపోవడం లేదని చెప్పారు. దీని నివారణకు ప్రభుత్వం మార్గాలను వెతకాలని రైతు కుమారస్వామి కోరుతున్నారు. అయితే ఈ మొక్క పంట పొలాల్లోనే కాదు. జనవాసాల మధ్య కూడా విచ్చలవిడిగా పెరుగుతుంది. ఇళ్ల చుట్టూ ప్రక్కల కనిపిస్తాయి. ఈ మొక్క పై రైతులకు తప్ప సాదారణ ప్రజలు తెలియదు. ప్రధాన కలుపు మొక్కల్లో పార్థేని యం మొక్క ప్రమాదకరమైన ముక్కని వ్యవసాయ శాస్త్రవేత్త ఉ మారెడ్డి తెలిపారు ఈ మొక్క పంట దిగుబడికి తీవ్ర హాని చేయడంతో పాటు మనుషుల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు రావడానికి కారణం అవుతుందని ఆయన తెలిపారు రైతులు ఈ మొక్క ఎదుగుదల ప్రారంభంలోనే నివా రించాలని చేతులతో ముట్టుకోవద్దని శాస్త్రవేత్త ఉమారెడ్డి రైతులకు సూచిస్తున్నారు.

# ట్రాఫిక్ చలాన్లపై దృష్టి...



వరంగల్, జనవరి 18, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో పెద్ద మొత్తంలో పెండింగ్ చాలాన్ల పేరుకు పోగా డిసెంబర్ 26 నుంచి డిస్కౌంట్ చెల్లింపులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆఫర్ ని వినియోగించుకునేందుకు కొంతమంది స్వచ్ఛందంగా ముందుకు రాగా.. పోలీసులు కూడా వెహికిల్ చెకింగ్ లు చేపట్టి చాలాన్లు క్లియర్ చేయించే పనిలో ప డ్డారు. ఈ మే రకు వరంగల్ క మి షనరేట్ ప రిధి లోని మూడు జిల్లాల్లో మొత్తంగా రూ.20.31 కో ట్లకు పైగా వసూ లు చేశారు. రికా ర్డు స్థాయిలో చా లాన్లు క్లియర్ కాగా.. ఈ నెలాఖరు వరకు సమయం ఉ ండటంతో పోలీసులు సాధ్యమైనన్ని ఎక్కువ చెల్లింపులు జరిగేలా తనిఖీలు చేపడుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ట్రాఫిక్ చాలాన్లు క్లియర్ చేసేందుకు ప్రభుత్వం భారీ రాయితీలు ప్రకటించింది. కాగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో ని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో కలిపి దాదాపు 20 లక్షలకుపైగా చాలాన్లు పెండింగ్ లో ఉండగా.. రూ.50 కోట్ల కు పైగా బకాయిలు పేరు కుపో యా యి.దీంతో వరంగల్ పోలీసులు చాలాన్లు క్లియర్ చేయించేందుకు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించారు. కొంతమంది రాయితీలు విని యోగి ంచుకునేందుకు సొంతంగా చెల్లింపులు కూడా చేసారు. మీ సేవ, ఆన్ లైన్ ఈచాలాన్, పే టీఎం తదితర సేవలు వినియో గించుకు న్నారుఇలా డిసెంబర్ 26 నుంచి సంక్రాంతి పండుగ వరకు సుమా రు 8 లక్షల చలాన్ల వరకు క్లియర్ కాగా.. మొత్తంగా రూ.20.31 కోట్ల కుపైగా వసూలు అయ్యాయి. కేవ లం 20 రోజుల్లోనే ఇంత పెద్ద ఎత్తున చాలాన్లు వసూలు కావడం ఇది మొదటిసారని పోలీసులు చెబుతున్నారు.గతంలో కూడా ఇలాంటి ఆఫర్లు కూడా ఇచ్చిన ప్పటికీ ఆ సమయంలో ఇంతలా స్పందన రాలేదని పేర్కొంటున్నారు. ప్రభుత్వం మరోసారి గడువు పొడగించడంతో మరిన్ని చాలాన్లు చెల్లింపులు జరిగేందుకు కృషి చేస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టి వాహనదారులు చాలాన్లు చెల్లించేలా మోటివేట్ చేస్తున్నా రు.రాష్ట్ర వ్యాప్తంగా 3 కోట్లకు పైగా చాలాన్లు పెండింగ్ లో ఉండగా.. ప్రభుత్వం భారీ రాయితీలు ప్రకటి ంచింది. ఇందులో ఆర్టీసీ బస్సుల కు 90 శాతం, ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం, కార్లు, ఇతర వాహనాలకు 60 శాతం రాయితీ ఇచ్చి చలానాలు చెల్లించాల్సిందిగా సూచించింది.

# 'గేమ్ చేంజర్' కొత్త గేమ్ ప్లాన్..




ఆర్ఆర్ఆర్ సినిమా విడుదల సమయంలోనే శంకర్ దర్శకత్వంలో చరణ్ సినిమాను ప్రకటించారు. దాంతో ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా చరణ్ వస్తాడని అంతా ఆశించారు. గత ఏడాదిలోనే సినిమా షూటింగ్ పూర్తి అయ్యి విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా ఇప్పటి వరకు షూటింగ్ పూర్తి చేయడంలో విఫలం అయ్యారు. దర్శకుడు శంకర్ మధ్య లో ఇండియన్ 2 సినిమాను పూర్తి చేయాల్సి రావడం తో గేమ్ చేంజర్ సినిమా కు ఎక్కువ సమయం కేటాయించడం లో విఫలం అయ్యాడు. ఇటీవల ఇండియన్ 2 సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది. దాంతో చరణ్ తో గేమ్ చేంజర్ సినిమాను స్పీడ్ గా ముగించే అవకాశాలు ఉన్నాయని టాక్ విని పిస్తోంది. చాలా మంది గేమ్ చేంజర్ ను ఈ ఏడాది సమ్మర్ చివ రి వరకు విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని భావి స్తున్నారు. కానీ విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం గేమ్ చేంజర్ సినిమాను సమ్మర్ లో విడుదల చేయడం సాధ్యం కాదని తెలుస్తోంది. గేమ్ చేంజర్ కోసం కొత్త డేట్ లను దిల్ రాజు పరిశీలిస్తున్నాడు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మార్చి లేదా ఏప్రిల్ వరకు గేమ్ చేంజర్ సినిమా ముగియబోతుంది. కాస్త స్పీడ్ గా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేస్తే జూన్ వరకు అయినా విడుదల చేయవచ్చు. కానీ దిల్ రాజు మాత్రం హడావుడి లేకుండా మెల్లగానే సినిమాను విడుదల చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. గేమ్ చేంజర్ సినిమా ను అక్టోబర్ లో గాంధీ జయంతి లేదా దసరా సందర్భంగా విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నాడట. అప్పటి వరకు ఉన్న పరిస్థితులను బట్టి సినిమా ను ఆ రెంటిలో ఒకటి ఫిక్స్ చేసే అవకాశాలు ఉన్నాయి. దసరా బరిలో చరణ్ దిగితే కచ్చితంగా నైజాం ఏరియాలో సెల వులు కలిసి వచ్చి భారీ వసూళ్లు నమోదు అయ్యే అవకాశం ఉంది. మరో వైపు రామ్ చరణ్ తన తదుపరి సినిమాను బుచ్చి బాబు దర్శకత్వంలో షురూ చేసేందుకు రెడీ అవుతున్నాడు. అన్ని అను కున్నట్లుగా జరిగితే బుచ్చి బాబు ఈ సినిమాను ఏప్రిల్ లో పట్టాలెక్కించే అవకాశాలు ఉన్నాయని మెగా కాంపౌండ్ నుంచి సమాచారం అందుతోంది. బుచ్చి బాబు సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి వస్తుందేమో చూడాలి.

# పండగ ముగిశాక ఏం లాభం డార్లింగ్?



డార్లింగ్ ప్రభాస్ నటించిన పాన్ ఇండియన్ సినిమా 'సలార్' ఆశించిన దానికంటే గొప్ప విజయం సాధించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపు 750కోట్లు వసూలు చేసింది. కింగ్ ఖాన్ షారూఖ్ నటించిన డంకీతో పోటీపడుతూ విడుదలైన సలార్ బాక్సాఫీస్ పోరులో విజేతగా నిలిచింది. డంకీ సుమారు 400 కోట్లు వసూలు చేయగా 'సలార్' అందుకు డబుల్ వసూళ్లను సాధించింది,అయితే ఈ సినిమా రిలీజ్ కి ముందు కానీ, రిలీజ్ తర్వాత కానీ ప్రభాస్ టీమ్ చెప్పుకోదగ్గ ప్రచారం ఏదీ చేయలేదు. ప్రశాంత్ నీల్ తో కలిసి ప్రభాస్ ఇంటర్వ్యూ ఒకటి వైరల్ అయింది మినహా అయిన దానికి కాని దానికి మీడియా ముందుకు వచ్చి హంగామా సృష్టించలేదు. కానీ ఇప్పుడు సంక్రాంతి బరిలో వచ్చిన నాలుగైదు సినిమాలతో సలార్ ఫుల్ రన్ కూడా ముగిసినట్టయింది.అయితే ఇలాంటి సమయంలో డార్లింగ్ ఊహించని పనులు చేస్తున్నాడు. సంక్రాంతి సెలవులు కూడా ముగిసాయి. తిరిగి స్కూళ్లు కాలేజ్ లు తెరుస్తున్నారు.. ఇప్పుడు బయటకు వచ్చి ప్రభాస్ సలార్ కి ప్రమోషన్స్ చేయడం విడ్డూరంగా మారిందని కామెంట్లు వినిపిస్తున్నాయి. ఆల్మోస్ట్ థియేటర్ల నుంచి సలార్ ఎగ్జిట్ అయ్యే సమయంలో ఈ ప్రచారం దేనికోసం? అంటూ అభిమానులే ఆశ్చర్యపోతున్నారు. ప్రభాస్ కోసం ఇంటర్వ్యూలు చూస్తారు సరే.. థియేటర్లకు వెళ్లేంత ఊపొస్తుందా? అన్నది వేచి చూడాలి. మరోవైపు హృతిక్ రోషన్ నటించిన భారీ చిత్రం ఫైటర్ రిపబ్లిక్ డే కానుకగా విడుదల కానుంది.

## 26న తెలుగులో 'అయలాన్' విడుదల



రిపబ్లిక్ డే సందర్భంగా శివ కార్తికేయన్ హీరోగా, రకుల్‌ప్రీత్‌సింగ్ హీరోయిన్‌గా నటించిన సినిమా 'అయలాన్' ఈనెల 26న తెలుగులో విడుదల కానుంది. ఆర్.రవికుమార్ దర్శకత్వం వహించారు. కోటపాడి జె.రాజేష్ నిర్మించారు. ఎఆర్ రెహమాన్ సంగీతాన్ని అందించారు. సంక్రాంతి పండుగకు తమిళనాడులో ఈనెల 12న ఈ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది. తెలుగు రాష్ట్రాల్లో గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై ఈ సినిమా విడుదల కానుంది.



## హనుమాన్‌కు ప్రశంసలు

సంక్రాంతికి హిట్ సినిమాగా నిలిచిన హనుమాన్‌పై టాలీవుడ్‌తోపాటుగా కన్నడ స్టార్ హీరోలు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. నటీనటులంతా నూరుశాతం తమ పాత్రలకు న్యాయం చేశారనీ, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని కన్నడ హీరో శివరాజ్‌కుమార్ పేర్కొన్నారు. రిషబ్‌శెట్టి కూడా తన ఎక్స్‌లో ప్రత్యేకంగా అభినందించారు. హీరోయిన్ సమంత కూడా 'మీరు అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు' అని ప్రశంసించారు. హీరో బాలకృష్ణ ఈ చిత్రాన్ని స్వయంగా చూసి అభినందించారు.

## ఆ నిర్ణయం సరైంది కాదు : వెట్రిమారన్




నయనతార 75వ చిత్రంగా తెరకెక్కిన 'అన్నపూరణి'ని నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించడంపై తమిళ దర్శకుడు వెట్రిమారన్ తీవ్రంగా ఖండించారు. ఈ చిత్రానికి తాను మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. 'నెట్‌ఫ్లిక్స్ నిర్ణయం సరైనది కాదు. ఇలా వ్యవహరించడం చిత్ర పరిశ్రమకు మంచిది కాదు. ఒక సినిమాను అనుమతించడానికైనా.. తొలగించడానికైనా సెన్సార్ బోర్డుకు మాత్రమే అధికారం ఉంది. ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ తీసుకున్న నిర్ణయం.. బోర్డు అధికారాన్ని ప్రశ్నించేలా ఉంది' అని వెట్రిమారన్ వ్యాఖ్యానించారు. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన ఓ అమ్మాయి.. మాంసాహార వంటలకు సంబంధించిన హోటల్ పెట్టుకోవాలనుకున్న తన కలను ఎలా నెరవేర్చుకుంది అనే కథతో 'అన్నపూరణి' తెరకెక్కింది.

## ఫియర్ షూటింగ్ ప్రారంభం



అరవింద్‌కృష్ణ, వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న 'ఫియర్' సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సినీ నటులు ఎం.మురళీమోహన్ స్క్రిప్ట్ అందించగా, డైరెక్టర్ కరుణాకరన్ క్లాప్ నిచ్చారు. దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఎఆర్ అభి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుజాతరెడ్డి కో ప్రొడ్యూసర్‌గా, దర్శకురాలుగా హరిత గోగినేని వ్యవహరిస్తున్నారు. డైరెక్టర్ తేజ కాకుమాను, హీరో సోహైల్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. హరిత గోగినేని మాట్లాడుతూ దత్తాత్రేయ మీడియా నా ఫ్యామిలీ బ్యానర్ లాంటిది. ఖచ్చితంగా ప్రేక్షకులకు నచ్చేలా స్క్రిప్ట్ తయారుచేశానన్నారు. ఎఆర్ అభి మాట్లాడుతూ తన సతీమణి అయిన హరిత చాలా చక్కగా స్క్రిప్ట్ చేశారన్నారు. ఈ సినిమాలో పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, సాయాజి షిండే, సత్య కృష్ణ, సాహితి దాసరి, షాని తదితరులు నటిస్తున్నారు.

## విజయ్ దేవరకొండ మరో చిత్రం




విజయ్ దేవరకొండ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఒక చిత్రం రానుంది. తాజాగా ఈ చిత్రం షూటింగ్‌పై ఓ అప్డేట్ బయటికి వచ్చింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం చేస్తున్న 'ఫ్యామిలీ స్టార్' చిత్రం పూర్తి అయిన తర్వాత మార్చి 2024 నుండి ఈ చిత్రం షూటింగ్ మొదలు పెట్టనున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ స్పై థ్రిల్లర్‌లో శ్రీ లీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

## 'ఆపరేషన్...' నుండి వందేమాతరం ప్రోమో

సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్ బ్యానర్‌లో వరుణ్ తేజ్, మానుషి చిల్లర్ జంటగా నటించిన చిత్రం 'ఆపరేషన్ వాలంటైన్'. ఈ చిత్రం నుండి తాజాగా 'వందేమాతరం' సాంగ్ ప్రోమోని మేకర్స్ విడుదల చేశారు. సుఖ్విందర్ సింగ్ పాడిన ఈ పాటను వాఘా సరిహద్దులో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా వాఘా బార్డర్‌లో భారత్, పాక్ సైనికుల కవాతు నిర్వహిస్తారు. ఈ వేడుకలో పాల్గొనున్న చిత్రబృందం, అక్కడే ఈ పాటను విడుదల చేయనున్నారు. మిక్కి జే మేయర్ ఈ పాటను స్వరపరిచారు. తెలుగులో అనురాగ్ కులకర్ణి పాడగా, హిందీలో సుఖ్విందర్ సింగ్ పాడారు. ఎయిర్ ఫోర్స్ ఆపరేషన్స్‌కు సంబంధించిన స్టోరీతో ఈ మూవీ రూపొందుతోంది. తెలుగు, హిందీ భాషల్లో నిర్మితమవుతోంది. ఫిబ్రవరి 16, 2024న ఈ సినిమా విడుదల కానుంది.




# కమ్ముల.. అసలైన మల్టీస్టారర్ షురూ



కోలీవుడ్ స్టార్ నేషనల్ అవార్డు విన్నర్ ధనుష్ – కింగ్ నాగార్జున కాంబినేషన్లో ఓ క్రేజీ మల్టీస్టారర్ ఎనౌన్స్ చేసిన విషయం అందరికి తెలిసిందే. టాలీవుడ్ క్లాస్ డైరెక్టర్ శేఖర్ కమల ఈ మల్టీ స్టారర్ ని డైరెక్ట్ చేస్తున్నారు. ఏషియన్ సినిమాస్ అధినేత సునీల్ నారంగ్, పుష్కర రామ్మోహన్ రావు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. అనే వర్కింగ్ టైటిల్ తో ఈరోజు పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం గ్రాండ్ గా మొదలైంది. హీరో ధనుష్ తో పాటు సునీల్ నారంగ్, పుష్కర రామ్మోహన్ రావ్, భరత్ నారంగ్ తదితరులు ఈ మూవీ లాంచింగ్ కి అటెండ్ అయ్యారు. ధనుష్ తో పలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తూ రెగ్యులర్ షూటింగ్ ను నిన్న ప్రారంభించారు. ఇక ఈ మూవీ లాంచింగ్ ఈవెంట్ కి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్నాయి. ధనుష్ కెప్టెన్ మిల్లర్, నాగార్జున నా సామిరంగ సినిమాలతో ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాలకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ తో పాటు డీసెంట్ కలెక్షన్స్ కూడా వచ్చాయి. వీరిద్దరి కాంబినేషన్లో తెరకెక్కుతున్న ఈ మల్టీస్టారర్ పై ఆడియన్స్ లో ఒక్కసారిగా ఆసక్తి నెల కొంది. తమిళ హీరో ధనుష్ తో నాగార్జున మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకోవడం, శేఖర్ కమ్ముల ఇలాంటి సెన్సిబుల్ డైరెక్టర్ వీరి మల్టీస్టారర్ ని తెరకెక్కించడం ఇండస్ట్రీవర్గాల్లోనూ సర్వత్ర ఆసక్తికరంగా మారింది. కాగా ఈ సినిమాలో ధనుష్ సరసన రష్మిక మందన కథానాయికగా నటిస్తుంది. ఫిదా, లవ్ స్టోరీ వంటి సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్ అందుకున్న శేఖర్ కమ్ముల ఈసారి ధనుష్, నాగార్జున వంటి స్టార్స్ తో పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసాడు. ఈ సినిమా కోసం సాలిడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. ఇక ఈ చిత్ర సాంకేతిక బృంద విషయానికొస్తే.. నికెత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, రామకృష్ణ సబ్బని, మౌనిక నిగ్రోతే ప్రొడక్షన్ డిజైనర్స్ వ్యవహరిస్తున్నారు.



# థ్రిల్లింగ్ గా "ఊరు పేరు భైరవకోన" ట్రైలర్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ హీరోగా యంగ్ హీరోయిన్ వర్ష బొల్లమ్మ హీరోయిన్ గా మన టాలీవుడ్ క్రియేటివ్ ఫిల్మ్ మేకర్స్ లో ఒకరైన దర్శకుడ్ వి ఐ ఆనంద్ తెరకెక్కించిన సాలిడ్ ఫాంటసీ థ్రిల్లర్ చిత్రం "ఊరు పేరు భైరవకోన". మరి మొదటి నుంచి కూడా ఈ సినిమా పట్ల ఆడియెన్స్ లో మంచి ఆసక్తి నెలకొనగా ఈ సినిమా నుంచి ఫైనల్ గా అవైటెడ్ ట్రైలర్ ని అయితే మేకర్స్ రిలీజ్ చేసారు. మరి ఈ ట్రైలర్ కూడా అంచనాలు రీచ్ అయ్యే విధంగా మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఉందని చెప్పాలి. గరుడ పురాణంలో మాయమైన నాలుగు పేజీల మిస్టరీనే ఈ భైరవ కోన అంటూ మంచి సస్పెన్స్ ని స్టార్ట్ చేసిన ఈ ట్రైలర్ లో మరిన్ని ఆసక్తికర డైలాగ్స్ ఉన్నాయి. అలాగే సందీప్ పై కనిపిస్తున్న కొన్ని ఫాంటసీ సీక్వెన్స్ లు అయితే ఈ తరహా సినిమాల కోసం ఎదురు చూస్తున్నవారికి మంచి ట్రీట్ ని ఇచ్చేలా ఉన్నాయని చెప్పాలి. ఈ ట్రైలర్ లో వర్ష పై చూపించిన సీన్స్ కానీ హీరోతో తన కెమిస్ట్రీ వారి మధ్య బలమైన ప్రేమకథ కూడా కనిపిస్తుంది అనిపిస్తుంది. ఇంకా ఆ బ్యాక్గ్రౌండ్ స్కోర్ ఈ ట్రైలర్ లో మరో ప్రధాన ఆకర్షణ అని చెప్పవచ్చు. మొత్తానికి అయితే ఒక మిస్టరీ థ్రిల్లర్ ని నిర్మాణ సంస్థ హాస్య మూవీస్ వారు ఈ ఫిబ్రవరి 9న రిలీజ్ చేస్తున్నారు. థియేటర్స్ లో ఎలాంటి ట్రీట్ ని అందిస్తుందో చూడాలి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989